

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 25-6-2025 పేజీలు: 20




# జంగిల్ సఫారీ.. డాల్ఫిన్లతో విహారి

- **విభిన్న పర్యాటకానికి సిద్ధమవుతున్న టూరిజం శాఖ**
- **మారేడుమిల్లిలో జంగిల్ సఫారీ నిర్వహణకు సన్నాహాలు**
- **రుషికొండ తీరం నుంచి 2 కిమీ లోపల డాల్ఫిన్ల సందడి**
- **అక్కడికి సందర్శకుల్ని తీసుకెళ్లేలా ప్రాజెక్టు**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

పచ్చని అడవి.. అందాల సాగర తీరం.. చూస్తే ప్రకతి ప్రేమికులెవరైనా ఫిదా కావాల్సిందే. అడవుల్లో సాగే జంగిల్ సఫారీని ఆస్వాదించేందుకు ఆరాటపడే వారుండరంటే అతిశయోక్తి కాదు. మరి సాగర తీరంలో సుదూరం వెళ్లి. అక్కడ కాసేపు డాల్ఫిన్ల మధ్యలో గడిపితే.. వినడానికి ఎంతో ఉల్లాసంగా అనిపిస్తోంది కదా.. ఈ రెండు ప్రాజెక్టులపై విశాఖపట్నం టూరిజం అధికారులు కసరత్తులు చేస్తున్నారు. జంగిల్ సఫారీ మాదిరిగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలోనూ.. డాల్ఫిన్ల విహారం రుషికొండ తీరంలోనూ ఎంజాయ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో పచ్చని పచ్చిక బయళ్ల నడుమ వన్యప్రాణుల్ని వీక్షిస్తూ పర్యటిస్తుంటే ఆనందమే వేరు. సాగర జలాల్లో సందడి చేసే డాల్ఫిన్లని దగ్గరి నుంచి చూస్తే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేం. ఉమ్మడి విశాఖలో ఇలాంటి విభిన్న అనుభవాల్ని సొంతం చేసుకోవాలని అనుకుంటున్న సందర్శకులకు టూరిజం శాఖ సరికొత్త డెస్టినీలను పరిచయం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకు మారేడుమిల్లి అటవీ ప్రాంతంతో పాటు రుషికొండ సమీపంలోని సాగరతీరాన్ని ఎంపిక చేసింది.

**ఎకో టూరిజంతో.. జంగిల్ సఫారీ...**

వైల్డ్ లైఫ్‌ని టూరిజం సెక్టార్‌లోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్‌ని డిజైన్ చేశారు. జంగిల్ సఫారీ మాదిరిగా.. ఏపీలో మొట్టమొదటి సారిగా దీన్ని ప్రారంభించేందుకు (తరువాయి 2వ పేజీలో)

## జూలై 1 నుంచి
# కొత్త ఛార్జీలు



- **నాన్-ఏసీ మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కిలోమీటర్‌కు ఒక పైసా పెంపు**
- **తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి**
- **తత్కాల్ బుకింగ్‌లో అధీకృత ఏజెంట్లపై ఆంక్షలు**

**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్ :** రైల్వే ప్రయాణికులపై ఛార్జీల భారం పడనుంది. వచ్చే మాసం నుంచే నూతన ఛార్జీలను ప్రయాణీకులపై మోపడానికి కేంద్రం సిద్ధమైంది. కొన్నేళ్లుగా స్థిరంగా ఉన్న ప్రయాణ ఛార్జీలను స్వల్పంగా పెంచుతున్నట్లు భారతీయ రైల్వే ప్రకటించింది. ఈ పెరిగిన ఛార్జీలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో పాటు, తత్కాల్ టికెట్ బుకింగ్ విధానంలో కూడా భారతీయ రైల్వే కీలక మార్పులు చేసింది. ఇకపై తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి కానుంది. రైల్వే అధికారులు అందించిన (తరువాయి 2వ పేజీలో)

## పాత పోస్టాఫీసులో
# శాటిలైట్ స్టేషన్ ఏర్పాటు
## డీఆర్ఎంను కోరిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్ :** విశాఖ మహా నగరంలోని ప్రాచీనమైన పాత పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో శాటిలైట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ కోరారు. ఈ మేరకు వాల్తేరు డీఆర్ఎం లలిత్ బొహ్రాను కలసి విజ్ఞప్తి చేశారు. 2025 సంవత్సరానికి సంబంధించిన మొదటి డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ (డీఆర్‌యూసీసీ) సమావేశం మంగళవారం డివిజనల్ రైల్వే మేనేజర్ కాన్ఫరెన్స్ హాల్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహారా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న రైల్వే ట్రాక్స్ చుట్టూ ఆపి ఉన్న కోచ్ వలన మురికి వాడల ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో వెంటనే రైల్వే రక్షణ దళం సభ్యులను ఏర్పాటు చేయాలని కోరారు. రైల్వే సరిహద్దు (తరువాయి 2వ పేజీలో)

# కలెక్టర్‌ను కలిసిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్ న్యూస్:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్గ్ మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ ను తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ క్రమంలో జీవీఎంసీ కార్యకలాపాలు, పరిపాలనా పరమైన అంశాలపై చర్చించుకున్నారు. సుమారు గంటన్నర సేపు భేటీ అయిన వారిద్దరూ జిల్లా స్థితిగతులు, ఇతర అంశాలపై మాట్లాడుకున్నారు.



### మేయర్‌తో జీవీఎంసీ కమిషనర్

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరిం చిన కేతన్ గార్గ్ మంగళవారం నగర మేయర్ పీలా శ్రీనివాస రావునును జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ జిపిఎంసికి వచ్చిన కమిషనర్ కు దుశ్శాలువను కప్పి పుష్ప గుచ్చాన్ని అందించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారిరువురూ జీవీఎంసీ కార్యకలాపాలు, పరిపాలనాపరమైన అంశాలు, విశాఖ నగర అభివృద్ధి కి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని మరింత అందంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ప్రధానంగా పారిశుద్ధ్యం, నగర పరిశుభ్రత, రోడ్ల అభివృద్ధి, విద్యుత్ దీపాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపడతానన్నారు.

## పెందుర్తిలో విషాదం
# తల్లి, కొడుకు మృతి



- **తప్పించుకున్న కుమార్తె**
- **భర్త వేధింపులే కారణమంటున్న బంధువులు**

**విశాఖపట్నం, జూన్ 24, మేజర్ న్యూస్:** కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో సహా బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిరది. ఈ సంఘటనలో తల్లి, కుమారుడు మృతి చెందగా, బావిలోని మెట్లకు వేలాడుతూ పాప కనిపించడంతో స్థానికులు రక్షించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సత్యవానిపాలెం గ్రామానికి చెందిన కొల్లు పవన్, గీత దంపతులకు మోక్షశ్రీ (9), భవిష్య మణికంఠ (7) పిల్లలున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం (తరువాయి 2వ పేజీలో)

## మంత్రులను కలసిన ఎమ్మెల్యే కిమిడి





**చీపురుపల్లి జూన్ 24 మేజర్ న్యూస్:** రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ లను స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు మంగళవారం కలిశారు. నియోజకవర్గంలో తోటపల్లితో పాటు పలు నీటిపారుదల ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని కళా వెంకట్రావు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని తోటపల్లి కాలువ ఆధునీకరణ తో పాటు నియోజకవర్గంలో గల పలు నీటి ప్రాజెక్టుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలంటూ మంత్రి నిమ్మల రామానాయుడు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కళా వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. చీపురుపల్లిలో కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ ను కలిసి కిమిడి కళా వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. కోర్టు భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం: కిమిడి




**చీపురుపల్లి జూన్ 24 మేజర్ న్యూస్:** బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటూ ఆర్థిక సహకారం అందజేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి బాధితులకు రూ.4.45 లక్షల చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పేద ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ అండగా నిలుస్తుందని ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్హులైన వారికి నిధులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మెరకముడిదాం మండలం గర్భం గ్రామానికి చెందిన తాడ్డి ఉమా రూ.35 వేలు, తాడ్డి దమయంతికి రూ.40,900, చీపురుపల్లి మండలం నిమ్మలవలస గ్రామానికి చెందిన పెద్ది సరస్వతికి రూ.74,160, గరివిడి మండలం మందిరివలస గ్రామంకు చెందిన ఎల్లంటి ధనలక్ష్మికి రూ.50వేలు, బొండపల్లి గ్రామానికి చెందిన ఉర్లావు అన్నపూర్ణ దేవికి రూ.45 వేలు, కొండశంభం గ్రామానికి చెందిన ముదిల పైడితల్లికి రూ.రెండు లక్షలు, చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, గరివిడి మెరకముడిదాం, గుర్ల మండలాల నాయకులు సారేపాక సురేష్, బలరాం, శ్రీరామ్ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## డాల్ఫిన్లతో విహారి

ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు మారేడుమిల్లి అటవీ ప్రాంతం సరైనదిగా గుర్తించారు. అడవిని ఏ మాత్రం ధ్వంసం చేయకుండా.. కొంత మేర రక్షణ వలయం ఏర్పాటు చేస్తారు. ఈ రక్షణ వలయంలోకి వాహనంలో పర్యాటకులు వెళ్తారు. అడవిలో ఉండే జంతువుల్ని దగ్గర నుంచి చూసి ఎంజాయ్ చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. అనంతరం.. జంగిల్ సఫారీ నుంచి బయటికి వచ్చి.. కాసేపు రిఫ్రెష్ అయ్యేలా రెస్టారెంట్స్, కేఫ్‌లు రానున్నాయి. వీటన్నింటిలో స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించేందుకు కూడా టూరిజం అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జంగిల్ సఫారీని పర్యాటకులకు పరిచయం చేసేందుకు అధికారులు కూడా అడుగులు వేస్తున్నారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జంగిల్ సఫారీ కోసం 60 ఎకరాలు కేటాయించాలని అటవీ శాఖకు పర్యాటక శాఖ ఉన్నతాధికారులు లేఖలు రాశారు. దీనిపై చర్చలు జరుపుతున్నారు. దీనికి అనుమతులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నారు.

### డాల్ఫిన్ల ప్రపంచానికి...

రుషికొండ తీరం నుంచి సముద్రంలోకి కొంత దూరం వెళ్తే డాల్ఫిన్లు సందడి చేస్తుంటాయి. ఈ అరుదైన దృశ్యాలు చాలాసార్లు స్కూబాడైవర్లు, సముద్ర సాహసికులు, మత్స్యకారులకు కనిపించాయి. ఈ ప్రాంతానికి సాధారణ ప్రజలు కూడా వెళ్లి.. డాల్ఫిన్లతో కాసేపు గడిపేలా కొత్త అనుభూతిని అందించే ప్రాజెక్టుకు కూడా అడుగులు పడుతున్నాయి. రుషికొండలో సూర్యోదయం అయిన తర్వాత. ఉదయం 7 నుంచి 8 గంటల ప్రాంతంలో బోటులో 2 కిలోమీటర్లు వెళ్లి.. డాల్ఫిన్లు సంచరించే ప్రాంతంలో నిలుపుతారు. అక్కడ సందడి చేస్తున్న డాల్ఫిన్లని చూసి మురిసిపోయేలా పర్యాటకులకు అనుభూతి కలిగిస్తారు. అనంతరం తిరుగుపయనమైన టూరిస్టులని తీరానికి తీసుకురానున్నారు. అక్కడ.. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టెంట్లలో సేదతీరుస్తారు. తీరం వెంబడే ఆర్టిఫిషియల్ సీ పాండ్ తయారు చేసి.. చేపల్ని, పీతల్ని పెంచుతారు. వాటిని లైవ్‌క్యాచింగ్ ఫిష్ గా పర్యాటకులే పట్టుకునే థ్రిల్‌ని అందిస్తారు. ఏ పర్యాటకులు పట్టుకున్న చేపలతో వారికే వండి.. రుచి చూపిస్తారు. ఇలా కొత్త ఆనందాల్ని పర్యాటకులకు పరిచయం చేయనున్నారు. అంతేకాకుండా.. ప్రొటెక్షన్ ఆఫ్ వైల్డ్ లైఫ్ కింద.. స్థానికులకు శిక్షణ ఇచ్చి.. వారికి ఉపాధి కూడా కల్పించనున్నారు. ఇలా.. ఈ తరహా విభిన్న ప్రాజెక్టుకు సంబంధించి.. సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నారు. వీటికి వీలైనంత త్వరలో అనుమతులు తీసుకువచ్చేందుకు పర్యాటక శాఖ అధికారులు కసరత్తులు చేస్తున్నారు.

## కొత్త చార్జీలు

వివరాల్లోకి వెళితే, నాన్-ఏసీ మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణ ఛార్జీ కిలోమీటర్‌కు ఒక పైసా చొప్పున పెరగనుంది. ఏసీ తరగతుల్లో ప్రయాణానికి కిలోమీటర్‌కు రెండు పైసల చొప్పున ఛార్జీలు పెంచనున్నారు. అయితే, సబర్బన్ టికెట్ల ధరల్లో ఎలాంటి మార్పు ఉండదని రైల్వే శాఖ స్పష్టం చేసింది. అలాగే 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సెకండ్ క్లాస్ టికెట్ల ధరల్లో కూడా ఎటువంటి పెంపు ఉండబోదని స్పష్టం చేశారు. 500 కిలోమీటర్లకు మించిన దూరాలకు మాత్రం సెకండ్ క్లాస్ ప్రయాణంలో కిలోమీటర్‌కు అర పైసా చొప్పున ఛార్జీ పెరగనుంది. నెలవారీ సీజన్ టికెట్ల (ఎంఎస్‌టీ) ధరల్లో కూడా ఎటువంటి పెంపు లేదని రైల్వే శాఖ తెలిపింది.

### తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి

తత్కాల్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు ఆధార్‌ను భారతీయ రైల్వే తప్పనిసరి చేసింది. ఈ నిబంధన కూడా జూలై 1 నుంచి అమల్లోకి రానుంది. "తత్కాల్ పథకం ప్రయోజనాలు సాధారణ ప్రయాణికులకు అందేలా చూడటానికే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల్లో పేర్కొంది. దీని ప్రకారం ప్రయాణికులు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా తత్కాల్ టికెట్లను బుక్ చేసుకోవాలంటే తప్పనిసరిగా ఆధార్‌తో అనుసంధానమై ఉండాలి.

### ఓటీపీ విధానం, ఏజెంట్లపై ఆంక్షలు...!

జూలై 15 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్ సమయంలో ప్రయాణికులు ఆధార్ ఆధారిత ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) ద్వారా అదనపు ధృవీకరణ పూర్తి చేయాల్సి ఉంటుందని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, భారతీయ రైల్వే అధీకృత బుకింగ్ ఏజెంట్లపై కూడా తత్కాల్ టికెట్ బుకింగ్‌లో కొన్ని పరిమితులు విధించారు. ఏసీ క్లాస్ బుకింగ్‌ల కోసం ఉదయం 10 నుంచి 10:30 గంటల వరకు, నాన్-ఏసీ క్లాస్ బుకింగ్‌ల కోసం ఉదయం 11 గంటల నుంచి 11:30 గంటల వరకు మొదటి రోజు తత్కాల్ టికెట్లను బుక్ చేయకుండా ఏజెంట్లను నిరోధించారు. ఈ మార్పులకు అనుగుణంగా అవసరమైన సాంకేతిక మార్పులు చేయాలని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (క్రిస్) మరియు ఐఆర్‌సీటీసీలను రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ మార్పుల వివరాలను అన్ని జోనల్ రైల్వే విభాగాలకు తెలియజేయాలని కూడా సూచించింది. తత్కాల్ రిజర్వేషన్ ప్రక్రియను ప్రయాణికులకు మరింత క్రమబద్ధీకరించడమే ఈ చర్యల లక్ష్యమని రైల్వే వర్గాలు తెలిపాయి.

## తల్లి, కొడుకు మృతి

చేసుకుంటున్న పవన్ ఇటీవల ఖాళీగానే ఉంటున్నాడు. మద్యం సేవించి, కుటుంబ సభ్యుల్ని హింసిస్తున్నాడు. భార్య గీతను తరచూ కొడుతున్నాడు. మద్యం సేవిస్తే మనిషే కాలేడంటూ స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పవన్ సోమవారం రాత్రి 1గంట సమయంలో కూడా గీతతో గొడవ పడ్డాడు. అనరాని మాటలన్నాడు. దీంతో మనస్థాపం చెందిన గీత ఇతన ఇద్దరి పిల్లల్ని తీసుకుని సమీపంలో ఉన్న బావిలోకి మంగళవారం తెల్లవారుజామున దూకేసింది. అయినా మద్యంమత్తులో ఉన్న పవన్ ఈ విషయాన్ని గ్రహించలేకపోయాడు. బావిలో శబ్దాలొస్తున్న విషయాన్ని గ్రహించిన స్థానికులు అక్కడకు చేరుకునే సరికి గీత, మణికంఠ మృతి చెందారు. చిన్నారి మోక్షశ్రీ మాత్రం బావిలోని మెట్లను పట్టుకుని ఉండడంతో స్థానికులు ఆమెను రక్షించి, బయటకు తీసుకొచ్చారు. వాస్తవానికి గీత, పవన్ ఇద్దరూ మేనత్త, మేనమామ పిల్లలే. ఫార్మాసిటీ సమీపంలో ఇటీవల కుమార్తె, అల్లుడి కోసం ఓ ఇల్లు కూడా కొనిచ్చామని, అక్కడకొచ్చి స్థిరపడిపోయినా బావుండేదంటూ గీత తల్లి కన్నీరుమున్నీరైంది. పవన్ కుటుంబానికి మంచి పేరే ఉందని, పవన్ తీరు కారణంగానే గీత ఇలా చేసిందంటూ వాపోతూ పోలీసులకు ఫిర్యాదిచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని, గీత, మణికంఠ మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్కు తరలించామని పెందుర్తి సీఐ కేవీ సతీష్ కుమార్ తెలిపారు.

## శాటిలైట్ స్టేషన్ ఏర్పాటు

గోడ పాడైనందున పునర్నిర్మించాలని కోరారు. జ్ఞానపురంలో యెర్నిమాంబ ఆలయానికి భక్తుల రద్దీ దృష్ట్యా రైల్వే శాఖకు చెందిన స్థలము కేటాయించాలని కోరారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలు, దొంగతనాలకు పాల్పడుతున్న సంఘటనల నేపధ్యంలో భద్రత సిబ్బందిని పెంచాలని కోరారు. రైల్వే కళ్యాణ మండపంలో సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా అద్దెలు తగ్గించాలని కోరారు. రైల్వే జోన్ పరిధిలో పలు సౌకర్యాలు కల్పించాలని కోరారు. జ్ఞానాపురం వద్ద ఫుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని కోరారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, డ్రక్ కార్యదర్శి కె. సందీప్ సభ్యులను స్వాగతించారు. ఛైర్మన్ మరియు ఇతర అధికారులను పరిచయం చేశారు. ఛైర్మన్ లలిత్ బోహరా హాజరైన వారందరికీ హృదయపూర్వక స్వాగతం పలికి భారతీయ రైల్వేలు అందించే సేవలను మెరుగుపరచడంలో సహాయపడటానికి విలువైన సూచనలు, సలహాలతో పాటు అభిప్రాయాన్ని పంచుకోవాలని వారిని ప్రోత్సహించారు. రైల్వే సీనియర్ అధికారులు, డివిజనల్ బ్రాంచ్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో ఎ.వి.ఎస్. ప్రసాద్, డా. బి. రాజేష్, సి.హెచ్. అవతారం నాయుడు , సి.హెచ్. గాంధీ, సత్యప్రకాష్ పాండా, జి.వి.వి. జగదీష్, డాక్టర్ పెంటకోట రామారావు, ఎస్.కె. మిశ్రా , యు. దిలీప్ పాత్రో వి. సత్యనారాయణ రావు , డాక్టర్ వై. రఘురామ్ రెడ్డి తదితర డ్రక్ సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి: ఎంపీడీవో



**బొబ్బిలి, జూన్ 24: మేజర్ న్యూస్:** రానున్న వర్షాకాలం దృష్టి లో పెట్టుకొని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధించిన పంచాయతీ కార్యదర్శుల ను ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా శానిటేషన్ పక్కాగా ఉండాలని తెలిపారు. త్ర సక్రమంగా ప్రజలకు త్రాగునీరు అందించడానికి సిద్ధంగా ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. అలాగే కాలువలో పూడికలు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ప్రవేశపెట్టిన దర్తి ఆబా బాగీదరి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎస్టీ విలేజ్లో రేపు ఎల్లుండి అందరూ అధికారులతో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ రవికుమార్ చెప్పారు. 25 వ తేదీ ఉదయం 10 గంటలకు సిహెచ్ బొడ్డవలస సచివాలయ పరిధిలో నిమ్మలపాడు 26 న ఉదయం 10 గంటలకు దిబ్బ గుడ్డి వలస సచివాలయం పరిధిలో రాజ చెరువు వలస లో జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




## కొత్తపల్లి, తేగాడ పంచాయతీ పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**– వ్యవసాయ అధికారిని ఏం.స్వప్న**



**కశింకోట, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు కొత్త వరి వంగడాలను వినియోగించుకోవాలని కశింకోట మండల వ్యవసాయ అధికారిని ఎం స్వప్న తెలిపారు. పొలం పిలుస్తుంది ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కొత్తపల్లి,తేగాడ,బుచ్చి పేట గ్రామాలలో పర్యటించి రైతులతో సమావేశం జరిపారు.స్వప్న రైతులతో మాట్లాడుతూ ఎం టి యు 12 24, ఆర్ జి ఎల్ 25 37, బి పి టి 52 04 సబ్సిడీ మీద వరి కొత్త వంగడాలు మండల వ్యవసాయ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులకు చెప్పారు. అవసరమైన రైతులు వరి కొత్త వంగడాల విత్తనాలను తీసుకోవాలన్నారు. రైతులందరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విత్తనాలను శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. సుడో మానస్ 500 గ్రాములు 75 రూపాయల సబ్సిడీ మీద రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలను కేజీకి 8 గ్రాములు చొప్పున శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. విత్తనాలు శుద్ధి చేయడం వలన పంటలకు పొట్ట తెగులు, ఆకు ముడతలను నివారించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు ఏ ఈ ఓ ఎం లైలా దేవి పాల్గొన్నారు.

## 26 న పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాయకరావుపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్యవరం,శ్రీరాంపురం (సబ్ స్టేషన్) పరిధిలోని మంగవరం, శ్రీరాంపురం,పాల్మన్ పేట ఫీడర్లు(33/11 కె.వి) ఆర్ డి ఎస్ ఎస్ పనులు కారణంగా ఈ నెల 26వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అరట్లకోట,శ్రీరాంపురం,కేశవరం గజపతినగరం, రాజవరం,పాల్మన్ పేట,కొర్లయ్య పేట,రాజయ్యపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు అనకాపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రాజశేఖర్ ప్రకటనలో పేర్కొన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## ఘనంగా జాతీయ గౌరవ వర్ష్ వేడుకలు



**దేవరాపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** జన్ మన్ జాతీయ గౌరవ వర్ష్ వేడుకలను మండలంలోని చింతలపూడి పంచాయతీ సమ్మెద గ్రామంలో సర్పంచ్ దొమ్మంగి బోడమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ రాజు పాల్గొని మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి జన్ మన్ ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను, భవిష్యత్తులో జరగవలసిన కార్యక్రమాలను వివరించారు. ఇందులో సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఈ జెడ్ పరిశ్రమలకు సమ్మె నోటీసులు ,సిఐటియు



**అచ్చుతాపురం, జూన్ 24, మేజర్‌న్యూస్:** జులై 9 దేశ వ్యాప్తంగా జరుగు కార్మిక సమ్మెలో పరిశ్రమల కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని అచ్చుతాపురం ఎస్ ఈ జెడ్ లో ఉన్న అధిష్టా న్ ,పిల్ కింగ్ టన్, విన్ విన్, బయో డీజిల్ ,మైతాన్, టఫ్, ఆర్సిఎల్ పరిశ్రమలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము, మండల కన్వీనర్ కే. సోమునాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తున్నదని ,బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ,ఎనిమిది గంటల పని విధానాన్ని మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు కార్పొరేటర్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం కార్మికుల పైన కక్షగట్టి ఎనిమిది గంటలకు పైగా 10 నుండి 12 గంటల వరకు పనులు చేయాల్సిందే అని నిర్ణయం చేయడం చాలా దుర్మార్గమని కార్మికులను రోబోలుగా చూస్తున్నారు. కానీ కార్మికుల ఆరోగ్య పరిస్థితులను అర్థం చేసుకోవడంలేదని, కేవలం లాభార్జన ధ్యేయంగా పనిచేస్తున్న కార్పొరేటు పెట్టుబడిదారుల సంస్థలకు ప్రభుత్వాలు వత్తాసు పలకడం కార్మికులను నాశనం చేయడం, నయా బానిసలుగా చేయడం కోసమే అని అన్నారు మోడీ ప్రభుత్వం చెప్పిందే తడవుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ ఆపై 10నుండి 12 గంటలు పని చేయాలి అని నిర్ణయం కేబినెట్లో తీసుకోవడం సరైంది కాదని వెంటనే కేబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఇప్పటికైనా కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే కార్మికులను రోబోలుగా తయారు చేసే దుర్మార్గమైన విధానాలను మానుకోవాలని లేకుంటే దేశవ్యాప్తంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సత్తిబాబు ,సన్యాసిరావు పాల్గొన్నారు.

## కొండకర్ల జంక్షన్ వద్ద లిక్కర్ వ్యాన్ బోల్తా

**రోడ్డుపై మద్యం బాటిళ్లు, ప్రయాణికుల్లో గందరగోళం**





**అచ్యుతాపురం, జూన్ 24, మేజర్‌న్యూస్:** కొండకర్ల జంక్షన్ వద్ద ఒక మద్యం వ్యాన్ అదుపు తప్పి బోల్తా పడింది. వ్యాన్‌లో ఉన్న మద్యం బాటిళ్లు రోడ్డుపై చిందరంగాలలగా పడిపోయాయి. ఈ ఘటన స్థానికుల మదిలో కలకలం రేపింది. విపరీత దృశ్యాన్ని చూసి కొందరు యువకులు మద్యం సేకరించడానికి పరిగెత్తినట్లు తెలుస్తోంది. వ్యాన్ అనకాపల్లి నుండి అచ్చుతాపురం వైపు వెళ్లుండగా ఈ ప్రమాదం జరిగింది. సదరు ఘటన తర్వాత ట్రాఫిక్ స్తంభించిపోయినప్పటికీ, పోలీస్ తక్షణమే క్లియర్ చేసి రవాణాను పునరుద్ధరించారు.

## వెదుళ్ళ పాలెం వద్ద గంజాయి పట్టివేత

**రెండు కారులో 369 కేజీలు గంజాయి తరలింపు పట్టుకున్న పోలీసు సిబ్బంది**



**నక్కపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద 369 కేజీల గంజాయి పట్టుకోవడం జరిగిందని నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు వెల్లడించారు.మంగళవారము ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు కార్లలో గంజాయి వెళ్తుందన్న సమాచారం రావడంతో నక్కపల్లి పోలీసులు టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా గంజాయి తరలిస్తున్న రెండు కార్ల డ్రైవర్లు పోలీసుల తనిఖీ ని గమనించి వెదుళ్ల పాలెం వద్ద వారు కార్ మలుపు తీసుకొని వెళు తుండడం పోలీసులు గమనించి వెంబడించగా దొరక్కుండా ఉండేందుకు వేగంగా వెళ్లిన కారుల్లో ఒక కారు వెదుళ్ల పాలెం సమీపంలో ఒక ద్వి చక్ర వాహనాన్ని డీకొట్టిందని తెలిపారు. దీంతో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న వాహన దారుడు వైబోయిన శ్రీనివాసరావు కి తీవ్ర గాయాలయ్యాయన్నారు. గాయాలైన శ్రీనివాస్ ను నక్కపల్లి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అలాగే ఈ అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న కారు డ్రైవర్‌కు అడ్డువచ్చిన వారిని చంపైనా గంజాయి తీసుకొని రావాలని గంజాయి స్మగ్లర్లు ఆదేశాలు ఇచ్చినట్లు ఉన్నారని అందుకే అక్రమ గంజాయి రవాణా చేస్తున్న డ్రైవర్లు అడ్డు వచ్చిన వారిని గుద్దించుకొని వెళుతున్నారని వాపోయారు. వేగంగా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్న అక్రమంగా గంజాయి తరలిస్తున్న తరుణంలోఆ రెండు కార్లను నక్కపల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని ,అయితే ఒక కారు డ్రైవర్ మాత్రం పరారీ లో ఉన్నాడని పేర్కొన్నారు. పట్టుకున్న రెండు కార్లలో డిక్కీ లో గంజాయి ఉందని ఆ గంజాయి 369 కేజీలు ఉన్నట్లు గుర్తించామన్నారు.రెండు కార్లు ,ఒక సెల్ ఫోన్ ని సీజ్ చేయడం జరిగిందని ఒక డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.అనంతరం ఇంత చాకచక్యంగా వాహనాలను పట్టుకున్న నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి ,ఎస్.ఐ సన్నిబాబు ల తో పాటు స్టేషన్ సిబ్బంది ని అభినందించారు.

## మారేపల్లి, గరిసింగిలో రైతులకు విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి, గరిసింగి గ్రామాల్లో మంగళవారం రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీ రూపంలో వరి విత్తనాలు, పిల్లి పెసర, జీలుగ, జనుము అందిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మారేపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఆవుగడ్డ కన్నతల్లి, స్థానిక టిడిపి నాయకులు కిల్లి గోవింద, వ్యవసాయ శాఖ సిబ్బంది సత్యారావు, మారేపల్లి, చేనులపాలెం రైతులు పాల్గొన్నారు. గరిసింగిలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడెపు రాము, మాజీ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శారకాన సూర్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 25 జూన్ 2025


## మాకు న్యాయం చేస్తారా ఇక్కడే చావమంటారా?

### ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించిన బిరసాదవలస గ్రామస్తులు



**మెంటాడ, జూన్ 24, మేజర్ న్యూస్:** రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వ అధికారుల లో ఎటువంటి చలనం లేదని దుర్వాసన భరించలేకపోతున్నామని మాకు న్యాయం చేస్తారా ఇక్కడే చావమంటారా ఏదో ఒకటి తేల్చాలని జనసేన మండల అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో బిరసాద వలస గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయంను చుట్టుముట్టారు. బిరసాద వలస గ్రామాన్ని ఆనుకుని ఉన్న కోళ్ల ఫారం నుండి వస్తున్న దుర్వాసన భరించలేకపోతున్నామని ఈ దుర్గంధం నుండి మాకు విముక్తి దయచేయమని కోళ్ల ఫారం ఇక్కడ నుండి తొలగించాలని 18 రోజుల నుండి జనసేన మండల అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులలో ఎటువంటి స్పందన లేదని ఇక చావే శరణ్యమని అధికారులకు తెలియజేసేందుకే ఎమ్మార్వో కార్యాలయంను ముట్టడించామని బాధిత గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కోళ్ల ఫారం నుంచి వస్తున్న దుర్వాసన కారణంగా అన్నం తినలేక పోతున్నామని అనేక రోగాలు బారిన పడుతున్నామని ఎంత వేడుకున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఎక్కడైనా కోళ్ల ఫారం పెట్టాలంటే ప్రభుత్వం నుండి అనేక నిబంధనలతో పాటు గ్రామానికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ పక్కనే ఉన్న కోళ్ల ఫారం ను తొలగించడానికి అధికారులు ఎందుకు ఆలోచిస్తున్నారని అధికారులను నిలదీశారు. పగలు రాత్రులు అనే తేడా లేకుండా దోమలు ఈగలతో సతమతమవుతున్నామని ఎంత వేడుకుంటున్నప్పటికీ అధికారులలో మాపై కనికరం రావడం లేదని ఇకమీదట జనసేన మండల అధ్యక్షుడు సబ్బరపు రాజశేఖర్ తోను, సిపిఎం పార్టీ నాయకులతోను ధర్నాలను దీక్షలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. కోళ్ల ఫారం తొలగించాలని చేస్తున్న ధర్నాలోనూ దీక్షలోనూ అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారని ఎందుకు అధికారులు పట్టించుకోవటం లేదో అర్థం కావటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను అధికారులు పట్టించుకోకపోతే జిల్లాస్థాయిలో ఉద్యమించవలసి ఉంటుందని అధికారులు స్పందించి వారికి న్యాయం చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అనంతరం అధికారులు తాసిల్దార్ అరుణ, ఎంపీడీవో భానుమూర్తి స్పందిస్తూ ఈ విషయమై పూర్తి వివరాలు సేకరించి న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాకోటి రాము, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిరసాద వలస గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్టక్కి విద్యార్థులకు త్రిబుల్ ఐటీ సీటు



**రామభద్రపురం జూన్ 24 (మేజర్ న్యూస్):** మండల పరిధిలో జిల్లా పరిషత్ పాఠశాల కొట్టక్కి విద్యార్థులకు త్రిబుల్ ఐటీ సీటు రావడం శుభ చూచికం అని ప్రధానోపాధ్యాయులు అమిటి శ్రీనివాసరావు తెలిపారు. అదే గ్రామానికి చెందిన సామిరెడ్డి ధర్మ తేజ కి పదవ తరగతి లో 582 మార్కులతో ఉతిర్ణిత సాధించి మండలం లోనే మొదటిస్థానం సాధించారు. మొదటి కౌన్సిలింగ్ న్యూజ్విడ్ లో రావడం జరిగింది. కొట్టక్కి పాఠశాలలో విద్యావంతులు చాలామంది ఉన్నారని, వాళ్ళని చక్కద్దాల్సిన పని మన పై ఉందని పాఠశాల సిబ్బందికి తెలియచేసి, ధర్మతేజని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## కార్యదర్శి అశ్వీరయ్య సేవలు అమోఘం



**పూసపాటిరేగ, జూన్ 24, మేజర్ న్యూస్:** కన్ను మెట్ట పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన అశ్వీరయ్య అందించిన పౌర సేవలు చి ం´ స్థా ం ు ు గా నిలిచిపోతాయని కందివలస సచివాలయం పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు కొనియాడారు. మండలంలోని కనిమట్ట పంచాయతీ కార్యదర్శిగా అసిరయ్య పనిచేసి తాజాగా భోగాపురం మండలానికి బదిలీ అయ్యారు. బదిలీ అయిన అసిరయ్యను కందివలస సచివాలయంలో స్థానిక సర్పంచ్ దేశెట్టి గణేష్ తో పాటు కనిమెట్ట ఉపసర్పంచ్ కూని శెట్టి గోవింద, జనసేన మండల కన్వీనర్ జలపారి శివ, డొప్ప జోగులు, సాంతాడ శ్రీనివాసరావు, పళ్ళ సత్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిపెట్ట పంచాయతీని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచడంతోపాటు తడి పొడి చెత్తలతో ఎరువులను తయారు చేసే విధంగా కార్యదర్శి అందించిన సేవలు అమోఘం అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ తన కింద స్థాయి సిబ్బందిని కూడా విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించేలా కష్టించి పనిచేసిన అసరయ్య బదిలీపై వెళ్లడం బాధాకరం అయినప్పటికీ ఇదే స్ఫూర్తితో భోగాపురం మండలంలో సాకి వలస పంచాయతీని కూడా అదే స్ఫూర్తితో సేవలు అందిస్తారన్న ఆశాభావాన్ని పలువురు ప్రజాప్రతినిధులు వ్యక్తం చేశారు.

## ప్రధాని ధర్తి ఆబ్ జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ గ్రామసభ



**బాడంగి, జూన్ 24, మేజర్ న్యూస్:** మండలంలోని బొత్సవానివలస గ్రామ పంచాయతీ పరిధిలో గదబవలస గ్రామంలో మంగళవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో "ప్రధానమంత్రి ధర్తి ఆబ్ జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం కింద గ్రామసభను ఘనంగా నిర్వహించారు, ఈ గ్రామ సభలో బాగంగా ఎంపీడీవో మరియు అధికారులు ప్రతి ఇంటికి తిరిగి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్న విషయాలను అధికారుల బృందం సమీక్షించింది. గ్రామస్థుల సమస్యలు, అవసరాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన సూచనలు, చర్యలు తీసుకున్నారు, ఈ సందర్భంగా ఒక కుటుంబానికి రేషన్ కార్డు అవసరం ఉందని గుర్తించడంతో వెంటనే ఎంపీడీవో స్పందించి వీఆర్వోకు అప్పగించి వారం రోజులలోపుగా జారీ చేయాలని నిర్ణయించారు. అదే విధంగా వృద్ధుల కాలనీలో నీటి సమస్య ఉన్నట్లు తెలిసి, తక్షణమే కొత్త వాటర్ ట్యాంక్ మంజూరు చేయబడింది. త్వరలో పనులు ప్రారంభించనున్నట్టు ఎంపీడీవో తెలిపారు, గ్రామంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల అవసరాలను గ్రామస్తులు ప్రస్తావించగా, ఇంజనీరింగ్ శాఖ అధికారులు వాటికి తగిన ఎస్టిమేట్లు తయారు చేసి త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు అనేక కీలక పథకాలపై అవగాహన కల్పించారు వాటిలో ముఖ్యంగా, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన, జాతి, నివాస ధృవీకరణ పత్రాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, జనధన్ బ్యాంకు ఖాతాలు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన / పీఎం సురక్షా బీమా యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పీఎం విశ్వకర్మ, ప్రసూతి సాయం పథకం, ఐసీడీఎస్ పథకాలు, టీకాలు (ఇమ్యునైజేషన్) అన్నీ అంశాలపై గ్రామస్థులకు పూర్తిగా సమాచారం అందించి, ఎంపీడీవో అవగాహన కల్పించారు అర్హులైన వారికి లబ్ధి కల్పించే చర్యలు చేపట్టారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు ఇఓపి అండ్ ఆర్డిఓ పి దేవకుమార్ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, స్థానిక పెద్దలు, వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి బాడంగి విద్యార్థులు ఎంపిక



**బాడంగి, జూన్ 24, మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు గొట్టాపు మణికంఠ, తెంటు హరిప్రియ, కానూరు తులసి, రౌతు కిరణ్‌లు ఇటీవల విడుదలైన ట్రిపుల్ ఐటీ ఎంపికలలో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు. మండలంలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన వీరు తమ ప్రతిభతో పాఠశాల ఖ్యాతిని పెంచారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థాయి నాయకులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ – "బాడంగి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ట్రిపుల్ ఐటీ స్థాయిలో చేరేలా సంకల్పంతో ముందుకు సాగాలి. కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఈ విజయం నిరూపించింది," అని అన్నారు. ఈ విద్యార్థుల ప్రగతికి మార్గదర్శకులుగా నిలిచిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ట్రిపుల్ ఐటీలో ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో పెద్దస్థాయిలో గుర్తింపు పొందాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

## పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తా: కృష్ణ చైతన్య



**పూసపాటిరేగ, జూన్ 24, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలను అందిస్తానని పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా బాధ్యతలను స్వీకరించిన కృష్ణ చైతన్య అన్నారు. ఇక్కడ పనిచేసిన రాజేశ్వర్మకు సింహాచలం పీహెచ్సీకి బదిలీ కావడంతో ఆయన స్థానంలో కృష్ణ చైతన్య బాధ్యతలను స్వీకరించారు. ఆరోగ్య సిబ్బందిని పరిచయం చేసుకొని పీహెచ్సీ ఉత్తమ పిహెచ్సిగా గుర్తింపు పొందేందుకు కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా కృష్ణ చైతన్య పేర్కొన్నారు . నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు పేద ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వీధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తానని కృష్ణ చైతన్య తెలిపారు

## ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**దత్తిరాజేరు, జూన్ 24, మేజర్ న్యూస్:** కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వము చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని క్లస్టర్ ఇన్చార్జి, మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్ రావు అన్నారు. మండలంలో విజయరాంపురం గ్రామంలో మంగళవారం పలువురు టిడిపి నాయకులతో కలిసి మాట్లాడారు. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం ద్వారా సాయం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు, విశాఖ రైల్వే జోన్ పనులు, తల్లికి వందన హామీని పూర్తిగా నిలబెట్టుకోవడం, పాడైన రోడ్లు మరమ్మతులు, గ్రామాల్లో సిసి రోడ్లు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ పదకం రైతులకు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ప్రభుత్వ పథకాల అమలు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జగన్, ఉప సర్పంచ్, పాఠశాల చైర్మన్, తదితరులు పాల్గొన్నారు




## విఘాతం, విఘ్నం చంద్రబాబు ట్రేడ్‌మార్క్‌గా మారాయి...

**– గత సంవత్సర కాలంగా శాంతిభద్రతలు కరువు**



**పాతపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** గత సంవత్సర కాలంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కరువయ్యాయని, ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి అన్నారు. ప్రజలు భయం గుప్పిట్లో బతుకుతున్నారన్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో గత సంవత్సర కాలంగా రాష్ట్రంలో ప్రతి రంగంలోనూ అస్థిరత, అవరోధాలు ఎదురవుతున్నాయన్నారు. ఇది శాంతిభద్రతలపై తీవ్ర ప్రభావం చూపుతూ దాడులు, హత్యలు, అరాచకాలు నిత్యకృత్యంగా మారాయి. ఆస్తుల విధ్వంసం, బెదిరింపులు పెరిగిపోయాయి. సామాన్యుల జీవితాలకు రక్షణ కరువైందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, అసమర్థతను స్పష్టం చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నాయకులకు భద్రత, ప్రోటోకాల్ కల్పించడంలో అధికార పార్టీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సరైన భద్రత, ప్రోటోకాల్ లభించగా, ప్రస్తుత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి భద్రత, ప్రోటోకాల్ విషయంలో ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రతిపక్ష నాయకులకు భద్రత, ప్రోటోకాల్ కల్పించడం అనేది రాజకీయ పార్టీలకు అతీతమైన అంశం. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకం. మాజీ ముఖ్యమంత్రులకు, ప్రతిపక్ష నాయకులకు తగిన భద్రత, ప్రోటోకాల్ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ఇది వ్యక్తిగతమైన అంశం కాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ఇది ఒక భాగం అని గుర్తించాలన్నారు. "రెడ్ బుక్" పాలనకు తావులేకుండా, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సమానమైన గౌరవం, భద్రత కల్పించాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, ప్రతిపక్ష నాయకులకు పూర్తి భద్రత, ప్రోటోకాల్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించండి

**: డిప్యూటీ డిఇఓ విజయ కుమారి**



**నరసన్నపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట బాలికోన్నత పాఠశాల , దేశవానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిప్యూటీ డీఈవో విజయ కుమారి మంగళవారం పరిశీలించారు. ఉపాధ్యాయులు పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని, మెరుగైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై వారికి నమ్మకం కల్పించి, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కార్యాచరణ చేపట్టాలని, ఉపాధ్యాయులందరూ మెరుగైన విద్యా బోధన అందించేందుకు కృషి చేయాలని సూచించారు. దేశవానిపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని రుచిగా అందించాలని, నాణ్యతలో రాజీ లేకుండా వంట నిర్వాహణ చేయాలని ఆమె సూచించారు. మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యోగాంధ్రలో సిక్కోలుకు వరల్డ్ బుక్ఆఫ్ రికార్డ్స్

## పెద్దగనగల్లపేటలో యోగాంధ్ర కార్యక్రమానికి అవార్డుల పంట

## – ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డులందుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



**శ్రీకాకుళం, జూన్ 24, మేజర్‌న్యూస్:** సముద్ర తీర ప్రాంతం మత్స్యకార గ్రామం పెద్దగనగల్లపేటలో ఈనెల 3వతేదీ నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో సుమారు 6వేల మంది మత్స్యకారులు పాల్గొన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ యోగాసనాల్లో మత్స్యకారులు స్వచ్ఛందంగా హాజరై విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లాకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం లభించింది. ఈ మేరకు ఇటీవల విజయవాడలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెదగనగల్లపేటలో మత్స్యకారులతో యోగాసనాలు కార్యక్రమానికి వరల్డుబుక్ఆఫ్ రికార్డ్స్ స్థానం లభించింది. జిల్లాకు వచ్చిన ఈ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డిలు అందుకున్నారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతోపాటు జిల్లాకు సంబంధించిన పలువురు శాసన సభ్యులు పాల్గొన్నారు. యోగసనాల కార్యక్రమంలో జిల్లాకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం దక్కడం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.




## వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**నందిగాం, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలం మద్దిలవానిపేట జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిగాం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మెట్ట. లోకనాథం అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు లోకనాథం టెక్కలి నుండి ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళ్తున్నా క్రమంలో పలాస వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం వెనుక నుండి బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై స్థానికులు నందిగాం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## జూలై 5న జాతీయ లోక్ అదాలత్

**బహుళ కేసుల రాజీ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమీక్ష**



**శ్రీకాకుళం, జూన్ 24, మేజర్ న్యూస్:** రానున్న జూలై 5న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు రాజీ ద్వారా పరిష్కరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా కోర్టు భవనంలో పోలీస్ శాఖ, ఎక్సైజ్, బీమా కంపెనీలు, చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... గతంలో వచ్చిన అనుభవాల్ని బట్టి ఈసారి మరిన్ని కేసులు ప్రత్యేకించి పోలీస్ శాఖ నుండి అందాలని, ప్రజలకు తక్కువ సమయంలో న్యాయం అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి పి. భాస్కరరావు, మూడవ అదనపు జిల్లా జడ్జి వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాలుగవ అదనపు జిల్లా జడ్జి ఎస్.ఎం. ఫణికుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. శ్రీధర్ (ఎఫ్ఎసి కార్యదర్శి, న్యాయ సేవాధికార సంస్థ), ఎస్‌డిపిఓ కె.వి. రమణ, అడిషనల్ ఎస్పీ, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమావేశం

**– జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు మద్దతు**



**ఆమదాలవలస, జూన్ 24, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా జూలై 9న నిర్వహించనున్న సమ్మె కు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు మద్దతుగా చర్చించడానికి మున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎ. రమేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమావేశం నిర్వహించారు. పట్టణంలోని మోజింగి వారి వీధిలో మంగళవారం మున్సిపల్ కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. గడచిన కొద్ది రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో సమ్మె చేపడుతున్నట్లు వారికి వివరించారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో పోరాటాలను ఉధృతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమ్మె విజయవంతం చేయడానికి అందరూ సమిష్టిగా ఏకతాటి పైకి వచ్చి పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బలరాం మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు తాడి సంతోష్ కె. తారకేశ్వరరావు కె. వెంకటరావు ఎన్. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పద్ధతిలోనే విద్యాబోధన లక్ష్యం

**ఆరిలోవ, జూన్ 24, మేజర్‌న్యూస్:** విద్యార్థుల అసాధారణ విజయాలతో స్ఫూర్తి పొంది, న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులో అధునాతన సాంకేతిక విద్యాబోధన కోసం తమ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించింది. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండో సంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులలో అసాధారణ స్థాయిలో 93 శాతం మంది అగ్రశ్రేణి టెక్ సంస్థలు, ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు పొందారు. రేజర్‌పే, సర్వం ఏఐ, జూమ్‌కార్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు, డీఆర్‌డీఓ లాంటి గౌరవనీయ పరిశోధనా సంస్థల్లో వీరు ఇంటర్న్‌షిప్‌లు సాధించారు. ఉద్యోగాలకు సిద్ధం చేసే ఆచరణాత్మక టెక్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం ఈ క్యాంపస్ ప్రధాన లక్ష్యం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవిత పరిశ్రమ అనుభవంతో జోడించి, విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలతో, బలమైన ప్రొఫైల్‌తో, ఉద్యోగానికి సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుతారు. ఐసీపీసీ వరల్డ్ ఫైనలిస్ట్, క్రెడ్, మాజీ టెక్ లీడ్ అయిన అశ్విన్ కె, మేక్‌మైట్రిప్, మాజీ ప్రిన్సిపల్ ఇంజినీర్ సౌమిత్ర మిశా, ఇస్రో, మాజీ ఉద్యోగి సిద్ధార్థ్ మాలిక్ లాంటి పరిశ్రమ నిపుణులు రూపొందించిన పాఠ్యపుస్తకాలు తో శిక్షణ పొందుతున్నారని, న్యూటన్ స్కూల్ సహ-వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరి తెలిపారు.

## వేదాంత ఫౌండేషన్ చేపడుతున్న సేవలు ప్రశంసనీయం



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ కూడలిలో సెయింట్ జోసఫ్ ఓల్డేజ్ హోమ్, అమెరికన్ హాస్పిటల్ కు వేదాంత ఫౌండేషన్ CSR నిధులతో ఏర్పాటు చేసిన 8 సోలార్ ప్యానెల్ ను విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో విస్తృతంగా ప్రజాసేవ చేస్తున్న వేదాంత ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. అనాదలను చేరదీసే ఆశ్రమాలకు, వృద్దులను ఆదరించే ఒల్డేజి హోములకు సేవ చేయడం భగవంతునికి నేరుగా సేవచేయడమేనని అన్నారు. అలాగే దక్షిణ నియోజకవర్గంలో కాలుష్యనివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, ఇబ్బందిగా ఉన్న రెండుమూడు సంస్థలతో చర్చించి ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కాలుష్యకోరల నుండి నగరాన్ని కాపాడే భాధ్యత తనపై కూడా ఉందని అన్నారు. కార్యక్రమంలో వేదాంత ప్రతినిధులు గోపాల్ శ్రీ లక్ష్మీ తో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం



**పద్మనాభం, జూన్ 24, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం మద్ది పంచాయతీ పరిధిలో రైతు సేవ కేంద్రం వద్ద మంగళవారం స్థానిక రైతులకు టిడిపి మాజీ మండలాధ్యక్షుడు కాళ్ల నగేష్ కుమార్ చేతుల మీదుగా రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత రైతులకు ఇస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు విత్తనాల కోసం చాలా కష్టాలు పడ్డారని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.రైతులు సకాలంలోని వరి విత్తనాలు నాటుకున్నట్లయితే మంచి దిగబడి ని పొందవచ్చునని ఆయన అన్నారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారులు సూచన మేరకు తగు ఎరువులు, రసాయనాలు వాడకం సమయానుకూలంగా చేసినట్లయితే మరింత దిగుబడిన పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రమ్య, స్థానిక టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## తూర్పు కోస్తా అదనపు జీఎంగా రాజ్ కుమార్

### ఏయూలోనే సివిల్ ఇంజనీరింగ్



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** తూర్పు కోస్తా రైల్వే అదనపు జీఎంగా బి. శ్రీ కృష్ణ రాజ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐఆర్ఎస్ఈ) 1989 బ్యాచ్ అధికారి. రైల్వే ఇంజనీరింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట విభిన్న అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఈ నియామకానికి ముందు, ఆయన తూర్పు కోస్ట్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు, జోన్‌లోని ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నావిగేషన్‌లో కీలక పాత్ర పోషించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి అయిన రాజ్‌కుమార్ సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేసి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ముంబ్కై నుండి ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ (మేనేజ్‌మెంట్) కూడా చేశారు. తన విశిష్టమైన కెరీర్‌లో, ఆయన నార్త్ ఈస్టర్న్ రైల్వే చీఫ్ ఇంజనీర్, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్‌తో సహా అనేక సీనియర్ మేనేజ్‌మెంట్ పదవులను నిర్వహించారు. పెద్ద ఎత్తున రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలుకు విజయవంతంగా నాయకత్వం వహించారు, ప్రణాళిక, రూపకల్పన, భూసేకరణ, టెండరింగ్ మరియు ప్రాజెక్ట్ డెలివరీ వంటి ఎండ్-టు-ఎండ్ బాధ్యతలను పర్యవేక్షించారు.

## వైభవంగా మరిడిమాంబ అమ్మవారి జాతర




**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** నగరంలోని 38వ వార్డు కంచర వీధిలో వైభవంగా జరుగుతున్న శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాల నేపథ్యంలో అమ్మవారిని విశ్వబ్రాహ్మణ సంఘం , స్వర్ణకార సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కి కొండ బాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది అమ్మవారి ఆలయ ంలో వార్షిక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీకి అభినందనలు తెలిపారు. మరిడిమాంబ అమ్మవారిని గ్రామ దేవతగా ఈ ప్రాంత ప్రజలంతా పూజిస్తారన్నారు. అమ్మవారి వార్షిక మహోత్సవం నేపథ్యంలో భక్తులంతా అమ్మవారి పండగను వైభవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పలబత్తుల శ్రీకాంత్, పండూరి శేఖర్, గురజాడ కనకరాజు, వీరమల్ల సన్యాసిరావు, దార్ల పరమేశ్వరరావు, శివకోటి శశిభూషణ్, వరద ఈశ్వరరావు, ఈద్రాడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రధాలమ్మా తల్లి పండుగ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య

**కూర్మన్నపాలెం, జూన్ 24, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87వ వార్డు కణితి గ్రామ దేవత శ్రీ రధాలమ్మా తల్లి పండుగ వేడుకలలో గాజువాక మొదట శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో 87 వార్డు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ఇల్లపు రాము, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, కర్రి నాగేశ్వరావు, గుంట్ల శ్రీను, ప్రగఢ రాము, వి.సన్యాసిరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## జగన్నాథ స్వామి దేవస్థానంలో రథయాత్ర మహోత్సవాలు



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** విశాఖ పాత నగరం టౌన్ కొత్త రోడ్డులోని పురాతన శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం వార్షిక తొలి రథోత్సవం ఈ నెల 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు అంగరంగ వైభవంగా ప్రారంభిస్తున్నట్టు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి టీ.రాజగోపాల్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం ఉదయం దేవస్థానం ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రథయాత్ర ఉత్సవాల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం జేష్ట చతుర్దశి ప్రతిష్ట ప్రారంభ సంకల్పం ఘనంగా జరిగిందని వచ్చేనెల 7న తిరుగు రథయాత్ర జరుగుతుందని పేర్కొన్నారు.27న జగన్నాథ స్వామి తొలి రథోత్సవంను విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని తెలిపారు. మంగళవారం దేవస్థానంలో రథోత్సవాల ప్రతిష్ట ప్రారంభ సంకల్ప పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. 25న ఉదయం జలాధి, క్షీరాధివాసములు, రాత్రి విశేష హోమాలు, పంచశయ్యదివాసములు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 26న ఆషాడ శుద్ధ పాడ్యమి రోజు ఉదయం పూర్ణాహుతి, జగన్నాథ స్వామికి నేత్రోత్సవం నిర్వహిస్తామని, ఆరోజు సాయంత్రం ధ్వజావరోహణం, ఆరున్నరకు ప్రతిష్టాంత సుభద్రా దేవి శాంతి కళ్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.27న శుక్రవారం ఆషాడ శుద్ధ విదియ ఉదయం 9:20 కి దేవాలయం దగ్గర జగన్నాథ స్వామి రథంపై కొలువవుతారని తెలిపారు. ఆరోజు సాయంత్రం 4.15 కు శ్రీ జగన్నాథ స్వామి వారి తొలి రథయాత్ర ఉత్సవం దేవస్థానం నుంచి టర్నర్ సత్రం వరకు మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, జగన్నాథ నామ స్మరణతో వేద పండితుల పారాయణాలతో అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు అనంతరం 28 నుంచి వచ్చేనెల జూలై 6 వరకు వరకు టర్నర్ సత్రం కళ్యాణమండపంలో జగన్నాథ స్వామి దశావతారాలతో భక్తులకు దర్శనం కలిగిస్తారని తెలిపారు. 28న మత్స్యావతారం,29న కూర్మావతారం, 30న వరాహవతారం, జూలై 1న నృసింహావతారం శీల విరుపు మహోత్సవం, లక్ష్మీదేవి తిరువీధి ఉత్సవం నిర్వహిస్తామన్నారు.2న వామనవతారం, 3న పరశురామ అవతారం, 4న శ్రీ రామావతారం, 5న శ్రీకృష్ణావతారం, 6న శేష పాన్పు అవతారాలు ఉంటాయన్నారు.7న జగన్నాథ స్వామి తిరుగు రథయాత్ర ఉత్సవం టర్నర్ సత్రం నుంచి కొత్త రోడ్డు జగన్నాథ స్వామి దేవస్థానం వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. అమ్మవారి సంవాదం కార్యక్రమం ముగిసిన తర్వాత జగన్నాథ స్వామిని ఆలయంలో ప్రవేశింప చేయడం జరుగుతుందన్నారు. 8న ఉదయం సంప్రోక్షణ, పీఠారోహణం స్వామిని యధా స్థానంలో ప్రతిష్టించడం జరుగుతుందన్నారు.

భక్తులకు ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం 20 రూపాయలు, శీఘ్రదర్శనం 50 రూపాయలు, విశిష్ట దర్శనం 200 రూపాయలు, అష్టోత్తర పూజ 20 రూపాయల రుసుములతో సేవలు ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ నెల 28 నుంచి జూలై 6 వరకు దశవతారాల 10 రోజుల నిత్య పూజలకు భక్తులు దేవస్థానం కార్యాలయంలో 500 రూపాయలు చెల్లిస్తే వారి గోత్రనామాలతో పూజలు జరిపించి ప్రసాదాలు భక్తులకు అందజేస్తామన్నారు. లక్షలాదిమంది జగన్నాధుని దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఎండ వానల నుంచి రక్షణ కోసం ప్లాస్టిక్ టెంట్లు, సౌకర్యమైన క్యూలైన్లు, ఉచిత మంచినీరు, మజ్జిగ, చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రథోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఉదయం,సాయంత్రం ఆధ్యాత్మిక, భక్తి రస సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతల సహకారంతో ప్రతిరోజు 500 నుంచి వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం, రథోత్సవాల ముగింపు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాల ఏర్పాట్ల కోసం సుమారు 35 లక్షల నుండి 40 లక్షల రూపాయల ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. 65లక్షల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. గతఏడాది ఉత్సవాలకు స 65 లక్షలు ఆదాయం దేవస్థానానికి సమకూరిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు పాణంగిపల్లి జగన్నాధాచార్యులు, రంగనాథాచార్యులు, పాల్గొన్నారు.

# వీఎంఆర్‌డీఏ కళ్యాణ మండపాలకు వేలం

## దరఖాస్తులు ఆహ్వానానికి ప్రకటన
## జూలై 7 లోగా దరఖాస్తు చేసుకోవాలి




**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) చే నిర్మించబడిన తాటిచెట్లపాలెం, చినముషిడివాడ కళ్యాణమండపాలు మరియు పెదగంట్యాడ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం నెలసరి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై ఇచ్చుటకు నిర్ణయించడమైనది. కళ్యాణమండపాలు "బహిరంగ వేలం" పాట ద్వారా నిర్ణయింపబడు ధరకు అద్దెకు ఇవ్వబడును. వీటి యొక్క పూర్తి వివరములు అనగా విస్తీర్ణము, అద్దె, వి.యం.ఆర్.డి.ఏ అప్సెట్ ధర మొదలగు వివరములు వెబ్ సైట్ www.vmrda.gov.in నందు పొందుపరచడమైనది. ఈ కళ్యాణమండపాలు యదాతథంగా 3 సంవత్సరముల కాల పరిమితి కొరకు నెలసరి అద్దె ప్రాతిపదికపై వేలం వేయబడును. ఆసక్తి గల వారు, దరఖాస్తులను వి.యం.ఆర్.డి.ఏ వెబ్ సైట్ నందు గాని లేదా వి.యం.ఆర్.డి. ఏ కార్యాలయము (8వ అంతస్తు) రెవిన్యూ విభాగం నందు గాని పొందవచ్చును మరియు వారు దరఖాస్తుతో పాటుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (ఐఓబీ బ్రాంచ్) సిరిపురంలో దరఖాస్తు రుసుము ఒక్కొంటికి రూ.2 వేలు చలానా రూపములో చెల్లించి, ధరావత్తు సొమ్ము ఒక్కొంటికి రూ. 1 లక్ష "ది మెట్రోపాలిటన్ కమీషనర్, వి.యం.ఆర్.డి.ఏ, విశాఖపట్నం" వారి పేరున డి.డి. తీసుకొని, పూరించిన దరఖాస్తు, చలానా, డి.డి.లు విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కార్యాలయములో (8వ అంతస్తు) నందు జూన్ 24 నుంచి జూలై 7 సాయంత్రము 5 గంటలలోపు అందజేయవలెను. ఎస్సీ క్యాటగిరి వారు అయినట్లయితే వారి కులము, సంబంధిత ధృవపత్రమును జతపరచవలెను. బహిరంగ వేలము జూల్కై 9న ఉ. 11 గంటలకు వి.యం.ఆర్.డి.ఏ. చిల్డ్రన్స్ థియేటర్‌లో వేలం నిర్వహించనున్నారు.

# జర్నలిజం స్కూల్ చైర్మన్‌గా ఎన్ఎన్ఆర్



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్ :** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్.యు.జె – ఐ) కు చెందిన స్కూల్ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ గా సీనియర్ జర్నలిస్ట్ నాగనబోయిన నాగేశ్వరరావు (ఎన్.ఎన్.ఆర్) ఎన్నికయ్యారు. ఈనెల 22న జరిగిన స్కూల్ గవర్నింగ్ బాడీ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నాగేశ్వరరావు ను చైర్మన్ గా సభ్యులు ఏకగ్రీవ తీర్మానంతో ఎంపిక చేశారు. 52 ఏళ్ల చరిత్ర కలిగిన ఎన్.యు.జె – ఐ వర్కింగ్ జర్నలిస్టుల కోసం మూడున్నర దశాబ్దాలుగా జర్నలిజం స్కూల్ ను ఢిల్లీ కేంద్రంగా నిర్వహిస్తోంది. ప్రతిష్టాత్మక స్కూల్ చైర్మన్ గా దక్షిణ భారతదేశం నుండి తొలిసారిగా నాగేశ్వరావు ఎన్నిక కావడం విశేషం. మూడు దశాబ్దాలకు పైగా జర్నలిస్టులో అపారమైన అనుభవం కలిగిన ఎన్.ఎన్. ఆర్. జాతీయ స్థాయి యూనియన్ కార్యకలాపాలలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. జర్నలిజం స్కూల్ తో రెండు దశాబ్దాల అనుభవం కలిగిన ఎన్ఎన్ఆర్ వివిధ పదవులను చేపట్టి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజా ఎన్నికల్లో చైర్మన్ గా ఎన్నికయ్యారు.

**స్కూల్ ఆఫ్ జర్నలిజం ఎన్ యు జె ఐ నూతన కార్యవర్గం:** ఎన్ నాగేశ్వరరావు చైర్మన్ (విశాఖపట్నం –, ఆంధ్ర ప్రదేశ్), రవీంద్ర భాజ పాయ్, వైస్ చైర్మన్ (జబల్పూర్ – మధ్యప్రదేశ్), సర్జన శర్మ సెక్రటరీ (ఢిల్లీ), విచిత్ర శర్మ ట్రెజరర్ (ఢిల్లీ), కార్యవర్గ సభ్యులుగా సురేష్ శర్మ ప్రెసిడెంట్ ఎన్.యు.జె – ఐ (భోపాల్ మధ్యప్రదేశ్) త్రయోగ్ నారాయణ్ తివారి సెక్రటరీ జనరల్ ఎన్.యు.జె – ఐ(అయోధ్య – ఉత్తర ప్రదేశ్), అశోక్ మల్లిక్ పూర్వ అధ్యక్షులు ఎన్.యు జె – ఐ (చండీఘర్), హరీష్ వశిష్ట (చండీఘర్), డాక్టర్ ఉదయ్ జోషి (మహారాష్ట్ర) బల్దేవ్ శర్మ (జార్ఖండ్), ఎన్నికయ్యారు.

# ఎండాడ చెరువు సుందరీకరణ

## జీవీఎంసీ అధికారులకు ఎమ్మెల్యే గంటా ఆదేశం



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్ :** ఎండాడ చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎండాడ చెరువును సందర్శించిన ఆయన పరిసర ప్రాంతాల వారికి ఆహ్లాదం కలిగించేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. చెరువులో నిరంతరం నీరు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్ పునరుద్ధరణ.. మిగిలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి.. చిన్న పిల్లల ఆట సామగ్రి, జిమ్ పరికరాలు ఏర్పాటు.. డెబ్రిస్, ఇతర చెత్తాచెదారాలు తొలగించి, జాతీయ రహదారిపై ఉన్న డ్రెయిన్ శుభ్రం చేయాలన్నారు. అలాగే ఎండాడ లా కాలేజీ సమీపంలోని స్థలంలో జీవీఎంసీ జోనల్ ఆఫీస్ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని కోరారు. వైశాఖి స్కై పార్క్ దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్మశానం నిర్మాణానికి త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, చెట్టిపల్లి సన్యాసిరావు, సారిపల్లి శ్రీనివాస్, బోడెపూడి దొరబాబు, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన సమాచార శాఖ డీడీ



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్ :** సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్టణం కార్యాలయ ఉప సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన కె. సదారావు మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా తన ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, అక్రిడిటేషన్ల వ్యవహారాలు, ఇతర అంశాల్లో అనుసరించాల్సిన విధానాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమన్వయంతో వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో పని చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా శ్రీ పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవం



**ఆరిలోవ , జూన్ 24, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 13వ వార్డు పరిధి రామకృష్ణా పురం గ్రామంలో కొలువైన శ్రీ పైడిమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఉత్సవాల లో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు శివారు గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి యల్లమిల్లి సురేష్ , మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు బాబురావు, గోవింద్, బీసీ సెల్ అధ్యక్షులు వడిసెల శ్రీను, త్రినాధ్, ఎస్ఎస్ఎన్ నగర్ శ్రీను, పాల్గొన్నారు.

# జగన్‌కు రాజకీయ బహిష్కరణ: గంటా



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్ :** నేర పూరిత ఆలోచనలు చేసే జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తిని రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరించే అవకాశాలను రాజ్యాంగ నిపుణులు పరిశీలించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. మానవత్వం.. జాలి.. దయ.. లేని జగన్మోహన్ రెడ్డి ప్రజా జీవితంలో ఉండడానికి తగరని పేర్కొన్నారు. ఎం.వి.పి.కాలనీలోని నివాసంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ వ్యవహారశైలిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడతారని జగన్ ను అసెంబ్లీకి పంపిస్తే.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే హాజరవుతానన్నట్టు వ్యక్తిగత ప్రావకం కోసం పాకులాడుతున్నారని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం నిర్దిష్ట ఎమ్మెల్యే సీట్లు గెలిస్తేనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యపడుతుందని తెలిపారు. బెట్టింగ్ బ్యాచ్.. బ్లేడ్ బ్యాచ్.. సభ్యుల పరామర్శకు భారీ ఏర్పాట్లతో హాజరవుతున్న జగన్మోహన్ రెడ్డి గుంటూరులో తన వాహనం కింద పడి మరణించిన సింగయ్య కుటుంబాన్ని పరామర్శించక పోవడం అన్యాయమన్నారు. చనిపోయిన సింగయ్య వైసీపీ కార్యకర్తని.. వేరే పార్టీలకు సింగయ్య మరణంతో సంబంధం ఏముందని ప్రశ్నించడం ఇంకా ఘోరమని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించే ప్రజా వేదికను కూల్చిన జగన్మోహన్ రెడ్డి.. వైసీపీ అధికారంలోకి రావడానికి కష్టపడిన సోదరి షర్మిలను ఆస్తి కోసం దూరం పెట్టారని, ఆ పార్టీ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న తల్లి విజయమ్మను అత్యంత అవమానకరమైన రీతిలో పదవి నుంచి దించేశారన్నారు. అధికారంలో ఉండగా ప్రతిపక్ష నాయకులకు జగన్మోహన్ రెడ్డి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిన సంగతి ప్రజలెవరూ ఇంకా మర్చిపోలేదని గంటా శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీ హయంలో చంద్రబాబును తన ఇంటి నుంచి 12 గంటలు బయటకు కదలనివ్వలేదని.. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబును పరామర్శించడానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటనలకు అనేక ఆటంకాలు సృష్టించారన్నారు. ఈ దాష్టీకాలన్నీ మర్చిపోయినట్టు నటిస్తూ.. తాను అధికారంలో ఉండగా ఎవరి పర్యటనలు అడ్డుకోలేదని జగన్మోహన్ రెడ్డి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఆయన చెప్పారు. కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, కసిరెడ్డి దామోదరరావు, గంటా నూకరాజు, కాకరపూడి శ్రీకాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేదాంత ఫౌండేషన్ చేపడుతున్న సేవలు ప్రశంసనీయం



**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ కూడలిలో సెయింట్ జోసఫ్ ఓల్డేజ్ హోమ్, అమెరికన్ హాస్పిటల్ కు వేదాంత ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన 8కేవీ సోలార్ ప్యానెల్ ను విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో విస్తృతంగా ప్రజాసేవ చేస్తున్న వేదాంత ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. అనాదలను చేరదీసే ఆశ్రమాలకు, వృద్ధులను ఆదరించే ఓల్డేజ్ హోములకు సేవ చేయడం భగవంతునికి నేరుగా సేవచేయడమేనని అన్నారు. అలాగే దక్షిణ నియోజకవర్గంలో కాలుష్యనివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, ఇబ్బందిగా ఉన్న రెండుమూడు సంస్థలతో చర్చించి ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కాలుష్యకోరల నుండి నగరాన్ని కాపాడే బాధ్యత తనపై కూడా ఉందని అన్నారు. కార్యక్రమంలో వేదాంత ప్రతినిధులు గోపాల్ శ్రీ లక్ష్మీ తో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ పద్మావతి ఆకస్మిక తనిఖీలు



**సీతానగరం, జూన్ 24, మేజర్ న్యూస్:** మండలం లో గల పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి  లో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం లక్ష్మీపురం  ఆకస్మికంగా జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి తనికిచేసారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి  క్రియేట్ చేయాలని .. జననీ మిత్ర అప్లికేషన్ ఎలా జరుగుతుందని పరిశీలించారు అదేవిధముగా ఆర్ సి హెచ్ ఆర్ 2.0 అప్లికేషన్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ రమ్యశ్రీ ,వైద్య సిబ్బంది డి రమతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కె.వెంకటాపురంలో పొలంబడి



**సీతానగరం, జూన్ 24, మేజర్ న్యూస్:** మండలం కె వెంకటాపురం గ్రామంలో  మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ  నవధాన్య సాగు వలన వలన వచ్చే భూసార విలువలు గురించి రైతులకు వివరించటం జరిగింది నవధాన్యలు అనగా తొమ్మిది రకాల జాతుల విత్తనాలు ను వరి నారు వేసుకునేముందు పొలం లో జల్లుకొని సరైన సమయంలో పూత పూసే సమయం లో భూమిలో కలియదున్నటం వలన భూమి లో లోపల ఉండే పోషకాలు భూమి పై పొరల్లోకి వచ్చి పంట దిగుబడి ను పెంచుతుంది అని ఎరువుల వాడకం తగ్గుతుంది అని తద్వారా రైతులకు పెట్టుబడిలు తగ్గి రైతుల కు మేలు చేకూరుతుంది అని తెలియపరిచారు అలాగే ఈ రోజు కె వెంకటాపురం గ్రామంలో నేరుగా గణేష్ అనే రైతు పొలాన్ని సందర్శించి పచ్చిరొట్ట ఇచ్చే జిలుగులు,కట్టెలు, పిల్లిపెసర, తోటకూర, గోంగూర,బీర, నువ్వులు, ఉలవ, ముల్లంగి, బెండ, మొక్కజొన్న ఆయ మొక్కలు రైతుల పొలంలో పచ్చిరొట్ట కింద పెంచి పూత సమయం లో కలియ దున్నటం వలన తరువాత వేసే పంట దిగుబడి పెరుగుతుందని చెప్పడం జరిగింది అలాగే  పొలంబడి లో రైతులు అందరు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఏ. ఈ.ఓ లక్ష్మణ్, వి. ఎ. ఎ యశ్వంత్ రైతులు,  రాజు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## ఏపీ గిరిజన గురుకుల (పిటిజి) పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థినిలు ట్రిబుల్ ఐటీకి ఎంపిక



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 24 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, భద్రగిరి ఏపీ గిరిజన గురుకుల బాలికల (పిటిజి) పాఠశాల నుండి ఐదుగురు గిరిజన విద్యార్థినులు శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.సత్యవతి తెలిపారు. ఇటీవల విడుదల చేసిన ట్రిబుల్ ఐటీ పరీక్ష ఫలితాల్లో వెలువడిన మేరకు తమ పాఠశాల నుండి ఐదుగురు గిరిజన విద్యార్థినిలు శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కు ఎంపిక అయ్యారని తెలిపారు. వీరిలో ఆరిక చిత్ర, మండంగి శ్వేత, మందంగి శిరీష, బిడ్డిక దిల్లేశ్వరి, తాడంగి అంజలి అనే విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. వీరందరికీ మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, బీముడు లతోపాటు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.




## మలేరియా పాజిటివ్ లేకుండా చర్యలు: భాస్కరరావు





**గుమ్మలక్ష్మీపురం, జూన్ 24 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో మలేరియా పాజిటివ్ కేసులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు తెలిపారు. మంగళవారం ఆయన తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న టీక్క బాయి, గౌడుగూడ తదితర గ్రామాలను ఆకస్మికంగా పరిశీలించి మలేరియా కేసుల పరిస్థితి ఆరా తీశారు. తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎక్కడ కూడా ఎటువంటి మలేరియా పాజిటివ్ కేసులు నమోదు కాకుండా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే టిక్కబాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను పరిశీలించి సిబ్బందితో పలు సమస్యలపై ఆరా తీశారు. పాఠశాలలో దోమలు నిలువ లేకుండా విద్యార్థులకు దోమతెరలను కట్టించే విధంగా చూడాలని సూచించారు. మలేరియా పాజిటివ్ రేటు గురించి అడిగి తెలుసుకున్నారు. 2025 జూన్ 9న జరిగిన ఐ ఆర్ ఎస్ స్ప్రే ఎలా పనిచేస్తుందో కూడా స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రికార్డులను పరిశీలించారు. మలేరియా పర్యవేక్షణ బాగా చేయాలని సూచనలు ఇచ్చారు. ఒక మలేరియా పాజిటివ్ కేసును, ఫార్మసీని పరిశీలించి, మెరుగులు చేర్చాలన్న సూచనలు చేశారు.అలాగే గౌడుగూడ గ్రామంలో నిలువ నీటిపై డ్రోన్ సాయంతో యాంటీ లార్వల్ కార్యకలాపాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. మలేరియా నిర్మూలన లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈయన వెంట జిల్లా మలేరియా నివారణ అధికారి మణి, జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ జగన్మోహన్రావు, ఏఎంవో సూర్యనారాయణ, వైద్యులు బుద్దేశ్వర రావు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో డెంగభద్ర అద్దె సచివాలయం



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 24 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండలం, దంగభద్ర సచివాలయం అద్దె భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకొని వర్షానికి కారిపోతుందని, ఏ అద్దె భవనం ఎప్పుడు పడిపోతుందో తెలియదని, వెంటనే కొత్తగా ప్రభుత్వం నిర్మించిన నూతన సచివాలయాన్ని ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం నాయకులు దంగభద్ర గ్రామాన్ని సందర్శించి చూడగా డెంగభద్ర సచివాలయాన్ని అద్దె భవనంలో నడుపుతున్నారని, అది పూర్తిగా కారిపోతుందని, ప్రభుత్వం నిర్మించిన సచివాలయం పనులు పూర్తిగా అయిపోయాయని చిన్నచిన్న పనులు కారణాలు చూపి ప్రారంభించడం లేదని అన్నారు. అద్దె సచివాలయం సక్రమంగా లేకపోవడం వలన పనులు పై వచ్చిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ వర్షాకాలంలో అద్దె భవనంలోనే సచివాలయం నడిపితే కచ్చితంగా కూలి పోయే అవకాశం ఉందని, కాబట్టి ప్రభుత్వ జిల్లా అధికారులు స్పందించి కొత్తగా నిర్మాణం చేసిన సచివాలయాన్ని పనులు పూర్తిచేసి వెంటనే దంగభద్ర సచివాలయం ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోరంగ సీతారాం, నాయకులు బి.మోహన్రావు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించండి మహాప్రభో..




**పార్వతీపురం, జూన్ 24, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సూపర్వైజర్ సెక్యూరిటీ తదితరులకు గత మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా వారి చేత వెట్టిచాకరి చేయించుకుంటూ కాలం గడుపుతున్న కాంట్రాక్టర్ పై అధికారులు వెంటనే స్పందించాల్సిన ఉంది లేనియెడల ఆసుపత్రి విధుల నుండి బయటకు వచ్చి నిరసన తెలియజే సే కార్యక్రమాన్ని శ్రీకారం చుడతామని వైద్యాధికారులకు తెలియజేయడమైనది. అలాగే దాదాపు సంవత్సరం పాటు పీఎఫ్ ఖాతాలో జమ చేయవలసిన బకాయిలను జమ చేయకుండా కాంట్రాక్టర్ తాత్పర్యం చేయడం పట్ల నిరసిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్, హాస్పిటల్ నాయకులు చంద్రమౌళి, కుమారమ్మ,శంకర్రావు, బాలకృష్ణ, మాట్లాడారు .ముఖ్యంగా హాస్పిటల్లో శానిటేషన్ వర్కర్స్ తగినంతమంది పని ఒత్తిడి పెంచారని వెంటనే ఆసుపత్రికి శానిటేషన్ వర్కర్స్ ను పెంచాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్, సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిశీల, లోవలక్ష్మీపురం గ్రామాల్లో డీఏ జుగా గ్రామసభలు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 24 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, తాటిసీల, లోవలక్ష్మీపురం గ్రామాలలో మంగళవారం ఎంపీడీవో త్రివిక్రమారావు ఆధ్వర్యంలో డీఏ జుగా గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామసభల్లో ఎక్కువమంది గిరిజన ప్రజలు తమకు గృహ నిర్మాణాలు చేపట్టాలని, బ్యాంకుల్లో అకౌంట్లను ప్రారంభించాలని, పోడు వ్యవసాయానికి పట్టాలను ఇప్పించాలని, తమకు ఉన్న రేషన్ కార్డులో మృతి చెందిన కుటుంబ సభ్యులను విడదీయాలని దరఖాస్తులు చేసుకున్నారని ఎంపీడీవో త్రివిక్రమరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. శంకర్రావు, సర్పంచు చంద్రకళ, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం, తాటిసీల, లోవలక్ష్మీపురం గ్రామాలలో మంగళవారం ఎంపీడీవో త్రివిక్రమారావు ఆధ్వర్యంలో డీఏ జుగా గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామసభల్లో ఎక్కువమంది గిరిజన ప్రజలు తమకు గృహ నిర్మాణాలు చేపట్టాలని, బ్యాంకుల్లో అకౌంట్లను ప్రారంభించాలని, పోడు వ్యవసాయానికి పట్టాలను ఇప్పించాలని, తమకు ఉన్న రేషన్ కార్డులో మృతి చెందిన కుటుంబ సభ్యులను విడదీయాలని దరఖాస్తులు చేసుకున్నారని ఎంపీడీవో త్రివిక్రమరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. శంకర్రావు, సర్పంచు చంద్రకళ, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## జీవో నెం. 36ను అమలు చేయాలి



**పార్వతీపురం, జూన్ 24, మేజర్ న్యూస్ :** జీవో నెంబర్ 36 వెంటనే అమలు చేయాలని, అలాగే జీతాలు ప్రభుత్వ పరంగా వచ్చే విధంగా చేయాలని జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఉద్యోగుల యూనియన్ (పిఎసిఎస్) అధ్యక్షులు ఆర్ సత్యారావు, ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ డిమాండ్ చేశారు . మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ తీరుపై నిరసన వ్యక్తంచేస్తూ జిల్లాలోని 35 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో (పిఎసిఎస్) విధులు నిర్వహిస్తున్న 102మంది సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా డిసిసిబి కార్యాలయం వద్ద గత మూడు రోజులుగా నిరసనను వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో 35 సహకార సంఘాలలో సుమారుగా 102 మంది వివిధ హోదాలలో పనిచేస్తూ రైతులకు అవసరమైన పరపతి , ఎరువులు రైతులు పండించిన పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తూ రైతులను దళారులనుండి కాపాడుతున్నారని కానీ వారి పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. ముఖ్యంగా పార్వతీపురం మన్యం జిల్లా సహకార అధికారి సంఘాలలో పనిచేస్తున్న సిబ్బందికి మార్చి 31 2024 ది వరకు జీతాలు ఏవైతే ముగ్గురు సభ్యుల కమిటి గతంలో నిర్ణయించారో అవే జీతాలు తీసుకున్నారని, ప్రస్తుతం ఉన్న డిసిఓ అఫీషియల్ పర్సన్ ఇంచార్జిలు వచ్చిన తరువాత డిసిఓ మౌలిక ఆదేశాలతో వారి యొక్క జీతాలను జీతాలుగా కాకుండా అడ్వాన్సులుగా ఇస్తున్నారన్నారు. జిల్లాలోని పిఎసిఎస్ ఉద్యోగుల జీతాలకు బదులుగా అడ్వాన్సులు ఇవ్వడాన్ని అధికారుల నిరంకుశత్వాన్ని నిరసిస్తున్నామన్నారు. మార్చి 31 2024 వరకు ఉన్న జీతాలను సర్-చార్జ్ చేయమని అందరికి ఆదేశాలు జారీ చేసియున్నారని కావున వారికి న్యాయం చేయవలసినదిగా కోరుచున్నామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జి. పాండురంగారావు, సిరిపురపు నారాయణరావు, హరీష్, పి. నాగభూషణరావు, గొర్లి చంటి, సింహాద్రి కిరణ్ అధిక సంఖ్యలో జిల్లాలోని పిఎసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పూరి మాదిరిగా రథయాత్ర జరిపిస్తాం



**పాలకొండ, జూన్ 24 మేజర్ న్యూస్:** ఒరిస్సా పూరి మాదిరిగానే పాలకొండ లో కూడా రథయాత్ర జరిపిస్తామని టిడిపి నేత పల్లా కొండలరావు అన్నారు. కొన్ని సంవత్సరాల కిందట పాలకొండలో పాత రథం ఉండేది అది శిథిలా అవస్థకు చేరుకోవడంతో గుగ్గిలం కలపతో పల్లా కొండలరావు సారథ్యంలో కొంతమంది దాతలతో కొత్త రథాన్ని తయారు చేయడం జరిగింది. కొత్త రథం ఇచ్చిన తర్వాత దాన్ని దేవాదాయ శాఖ వారు దాన్ని మరమ్మతులు పట్టించుకోకపోవడం వల్ల మళ్లీ రథం పాడు అవుతాదేమో అని దగ్గరుండి పర్యవేక్షించారు. రథయాత్ర తొమ్మిది రోజులు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టమని దేవాదాయ శాఖ అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ పార్ట్ అధ్యక్షులు గంటా సంతోష్ అనిల్ దట్ శ్రీనివాస్ బల్ల వెంకట్రావు పలువురు పాల్గొన్నారు

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: పద్మావతి




**సీతానగరం జూన్ 24 మేజర్ న్యూస్:** విద్యార్థులు మాడత ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఇన్స్పెక్టర్ డి.పద్మావతి విద్యార్థులకు సూచించారు. మండలం పరిధి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ గంజాయి తదితర మానక ద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని జీవితాలు దుర్భందంగా మారుతాయని హెచ్చరించారు. సమాజాన్ని మత్తు నుంచి కాపాడే బాధ్యత యువత తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలుగు అనార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బందితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. దాలినాయుడు . అధ్యాపకులు రామకృష్ణ పాల్గొన్నారు

## మక్కువ జడ్పీహెచ్ స్కూలు విద్యార్థులకు ట్రిబుల్ ఐటీలో సీట్లు




**మక్కువ, జూన్ 24, (మేజర్ న్యూస్) :**పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన తొమ్మిది మంది విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ లో సీట్లు లభించాయని పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు జి రోజా రాణి తెలిపారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను పాఠశాల చెందిన తొమ్మిది మంది విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ కావడం ఆనందదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయాలతో పాటు సహచర ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు నూజివీడు ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయిన వారిలో రుగడ జోత్స్న , ఎ సిరి చందన , గెంబలి శిరీష్ , శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయిన బాటలో వారణాశి సుప్రియ , చింతా తనూజ , భోగి ఉజ్వల సమీరా , మోణంగి దివ్య , భోగి దినేష్ , డి నందిని ఉన్నారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



**పార్వతీపురం, జూన్ 24, మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు లకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సాధికారత అధికారి డా. కె కనకదుర్గ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2025వ సంవత్సరానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుకు ధైర్యసాహసాలు, జాతీయ స్థాయిలో క్రీడలు, సంఘసేవ, సైన్సు, టెక్నాలజీ, పర్యావరణం, ఆర్ట్స్ లలిత కళలు, వినూత్న మైన సేవలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన/ చేసినటువంటి 5 సంవత్సరాలు పైబడి, 18 సం.ల లోపు (31వతేది, జులై, 2025 నాటికి) వయస్సు గల పిల్లల నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె వివరించారు. దరఖాస్తులను జూలై 31వ తేదీ లోగా సమర్పించాలని ఆమె పేర్కొన్నారు. సంబంధిత అర్హతలు, ఇతర సమాచారంను కూడా వెబ్ సైట్ లో లభిస్తుందని ఆమె చెప్పారు.

## విద్యార్థులను తమ స్వార్థ రాజకీయాలకు బలి పశువులు చేయాలని చూస్తున్న వైకాపా పార్టీ



**బలిజిపేట, జూన్ 24, మేజర్ న్యూస్:** పార్వతీపురం పట్టణ సమీపంలో సోమవారం నాడు విద్యార్థుల ఆటో ప్రమాదం దిగ్భ్రాంతికరము మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు స్వార్థ రాజకీయాల కోసం అభము శుభము తెలియని చిన్నారులను బలి పశువులు చేయడం ఎంతవరకు సమంజసం అని అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు బురాడ రామమోహన్రావు అన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు మీరు గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి ఈరోజు ప్రతిపక్షంలో ఉండటానికి ఇబ్బంది పడి ఇటువంటి నీచపు రాజకీయాలు చేయవద్దని . మీ ప్రభుత్వ హయాంలో ప్రాథమిక పాఠశాలను జీవో 117 పేరుతో హైస్కూల్లో నిర్దాక్షిణ్యంగా విలీనం చేసినప్పుడు మీరు ఆరోజు గాడిదలు కాసారా విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ మా స్థానిక శాసనసభ్యులు బోనేల విజయచంద్ర విద్యా ప్రమాణాలు పార్వతీపురం మన్యం జిల్లాలో మెరుగుపడాలి అనే ఉద్దేశంతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంపొందించే భాగంగా ప్రతి పంచాయతీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఉండాలని ఉద్దేశంతో అన్ని వసతులు ఉన్న పెద పెంకి నెంబర్ త్రీ స్కూల్లో నెంబర్ వన్ స్కూలుకు సంబంధించిన మూడు నాలుగు తరగతి పిల్లలను పంపి వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించడం నేరమా దానిని మీరు స్వార్థ రాజకీయాలకు వాడుకొని ఆ పిల్లలను గత కొంతకాలంగా స్కూలుకు పోనివ్వకుండా మీరు సోమవారం వారి జీవితాలను పణంగా పెట్టి రాజకీయం చేయటం అవసరమా బడుగు బలహీన వర్గాల ప్రాణాలను పణంగా పెట్టి మీరు మీ వైకాపా పార్టీ గత ఐదు సంవత్సరాలు చేసినటువంటి దురాగతాలు ఆంధ్రప్రదేశ్ యావత్తు చూసి బాధపడి మీకు అతి దారుణంగా 11 స్థానాలకు పరిమితం చేసి మీరు చేసే పనుల పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసినప్పటికీ మీకు బుద్ధి రాలేదంటే అది నిజంగా దురదృష్టకరం ఇకనైనా స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి మీరు ఒక నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తే మిమ్మల్ని కనీసం ప్రజలు క్షమించకపోయినా ఆ భగవంతుడైన క్షమిస్తాడని హేతువు పలుకుతూ భవిష్యత్తులో ఇటువంటి కుటిల రాజకీయాలను ప్రజలు గమనించాలని ఎలాగైనా మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు రగిలించి మరల మీ శవాల పార్టీ అధికారం చేదికించుకోవాలని అనుకుంటుంది కానీ నేటి తరం ప్రజలు చాలా విజ్ఞులు మీరు చేస్తున్న ప్రతి దురాగతాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు నిన్నగాక మొన్న మీ నాయకుడు కారు క్రింద నుండి ఒక దళిత వ్యక్తి నీ పొట్టను పెట్టుకున్నప్పుడు మీరు ఏమయ్యారు నిన్న ఆటో ప్రమాదంలో క్షతగాత్రులైన ప్రతి ఒక్కరికి మీరు దాచుకున్న దోచుకున్న సొమ్ము నుండి 5 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియో ఇచ్చి మీరు చేసిన పాపాన్ని కడుక్కోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## రామతీర్థంలో ఓం ఆకారంలో దీపారాధన



**నెల్లిమర్ల, జూన్ 24, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో ఆంజనేయ స్వామి వారికి మంగళవారం ఓం ఆకారంలో దీపారాధన గావించారు. దేవస్థానంలోని శ్రీ రామస్వామి వారి ఆలయంలో కొలువైన ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఈ విధంగా దీపాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామి వారికి నిమ్మకాయలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ఇష్ట ప్రకారమే

# పాఠశాల నడపాలి

### జిల్లా ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**పార్వతీపురం, జూన్ 24, మేజర్ న్యూస్ :**విద్యార్థుల ఇష్ట ప్రకారమే పాఠశాల నడపాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్, ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పి.ఏ.ఏ.పి)., కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలక రంజిత్ కుమార్, నియోజకవర్గం ఓబీసీ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బలిజిపేట మండలంలోని పెదపెంకి ఎస్సీ వీధి పాఠశాలతో పాటు, పాలగర గ్రామంలోని గుడివాడ కొట్టిశ పాఠశాల మార్పు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. కొన్ని పరిస్థితుల్లో క్షేత్రస్థాయి సమస్యలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇష్టా అయిష్టాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. పాఠశాలల మార్పు వలన తమ పిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని తల్లిదండ్రులు భయపడుతుంటే వారి మాటలు కాదని పాఠశాలలో మార్పు చేయటం సరికాదన్నారు. తక్షణమే క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను పరిగణించి వారు కోరిన చోటే పాఠశాలలో నడపాలన్నారు. తమ పిల్లల టీసీలు తీసుకునే స్థాయికి వచ్చారంటే అక్కడ పరిస్థితి తీవ్రతను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా దళిత వీధికి చెందిన పిల్లలను బీసీ వీధి పాఠశాలకు పంపించేందుకు వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. తమ పిల్లలు వివక్షతకు గురయ్యే అవకాశం ఉందన్న వారి ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. ఈ విషయంలో దళితుల మనోభావాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. పాఠశాలల ప్రారంభం నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకపోవడం అన్యాయం అన్నారు. విద్యార్థులు కోరుకునే చోట పాఠశాల నడపకపోవడం, వారికి మధ్యాహ్న భోజనం పెట్టకపోవడం వారి హక్కులకు భంగం కలిగించినట్లే అన్నారు. ముక్కు పచ్చలారని చిన్నపిల్లలయిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పాఠశాల కోసం పోరాటం చేయటం బాధాకరమన్నారు. జిల్లాలో విద్యాశాఖ పరిస్థితి ఎప్పటికే ఆరోపణలు మూటగట్టుకుంటుందోన్నారు. ఆయా పాఠశాలల మార్పు విషయంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి గత కొంతకాలంగా వ్యతిరేకత ఎదురవుతున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదానికి ఎవరు జవాబుదారీ...? అని ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదంలో జరగకూడనిది ఏమైనా జరిగితే ఆ నష్టాన్ని ఎలా పూడ్చగలరని ప్రశ్నించారు. అధికారులు పెట్టే ఈ ఇబ్బందుల వల్ల, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను విడిచిపెట్టి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే ఆలోచన కల్పించడం బాధాకరమన్నారు. తక్షణమే విద్యార్థుల కోరిన చోట పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగ శివ జ్యోతి తో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో అందిస్తున్న మెనూ పరిశీలించారు. రోగులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిని మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

### డ్రగ్స్‌తో యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: ఎక్సైజ్ సీఐ నాయుడు




**కొత్తవలస జూన్ 24 మేజర్ న్యూస్:** విద్యార్థులు గంజాయి. వంటి మాదక ద్రవ్యాలు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జీవిస్ నాయుడు అన్నారు. జూన్ 26న అంతర్జాతీయ మాధక ద్రవ్యాల సేవనం వ్యతిరేక దినోత్సవం లో భాగంగా మండలంలోని బలిఘట్టం సమీపంలో గల ప్రగతి డిఫెన్స్ అకాడమీలో మంగళవారం మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనదని ఈ దశలోనే మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ చూపాలని గంజాయి. డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగము వలన సామాజిక. మానసిక శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని అన్నారు. దేశ భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసిందని అన్నారు .. డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి పౌరుడు బాధ్యత తీసుకొని ముందుకు రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సమాజాన్ని పట్టి పీడించే మత్తు పదార్థాల నియంత్రణ ప్రజల భాగస్వామితోటే సాధ్యమవుతుందని అన్నారు. మాదక కలిగి ఉన్న. అమ్మకాలు జరిపిన. రవాణా సేసిన చట్టపరంగా శిక్షకు అర్హుడు అవుతారని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లయితే సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి ఎస్ రాజశేఖర్ నాయుడు, మరియు ఎస్సై వివిన్ రాజు సిబ్బంది హెచ్ సి వీర్రాజు. రమేష్. కిరణ్ అలాగే కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు.

### అప్పన్న దొరపాలెంలో 32 మందికి రక్త పరీక్షలు: డాక్టర్ సీతల్ వర్మ



**కొత్తవలస జూన్ 24 మేజర్ న్యూస్:** మండలంలోని అప్పన్నదొరపాలెం గ్రామము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సీతల్ వర్మ నేతృత్వంలో మంగళవారం సికిల్ సెల్ అనీమియా పై రక్త పరీక్షలు, అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యధికారి మాట్లాడుతూ ఈ వ్యాది ఒక వంశపారంపర్యంగా గా వచ్చు రక్తహీనతకు సంభందించిన వారసత్వపు రుగ్మాత. దీనివలన శరీరంలో రక్తహీనత ఏర్పడి అలసట, ఆయాసం, పచ్చకామెర్లు, గుండె పోటు వ్యాధుల బారిన పడటం వంటివి సంభవించును. దీనిని తెలుసు కొనుటకు గాను వైద్య ఆరోగ్య శాఖ ప్రతీ గ్రామములో రక్తహీనతకు సంభందించి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమములో భాగంగా గ్రామములో 32 మందికి రక్త పరీక్షలు చేసామని , ఎవరికీ వ్యాది నిర్ధారణ జరగలేదని. ప్రతీ గ్రామములో మా సిబ్బంది చేస్తున్న ఈ రక్తపరీక్షలు ఒక సం నుంచి 40 సం వయసు వారు తప్పక చేసుకోవలని అన్నారు. ఎటువంటి వ్యాది నిర్ధారణ జరిగిన ఉచితంగా ప్రభుత్వం ద్వారా వైద్యం చేయించటం జరుగుతుందని ప్రజలు అవగహనతో ఇటువంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు రాబోయే. వర్షా కాలంలో ప్రజలు అందరూ అప్రమత్తం గా ఉండాలని, కాచి చల్లార్చి వడ పోసిన నీటిని త్రాగలని. ఇంటి లోపల, ఇంటి పరిసరాల్లో నీటి నిలవలు లేకుండా చూసుకోవాలి.ప్రతీ శుక్రవారం, డ్రైడే పాటించాలి. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని. దోమలు వ్యాప్తి అరికట్టాలని. దోమలు ద్వారా వచ్చు మలేరియా, ఫైలరియా, చికెనగుణ్య వాటి పట్ల అప్రమత్తం గా ఉండాలి. అనికోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీమతి జోడి రాములమ్మ, ఎంపీటీసీ ఉగ్గిన రాంబాబు, వైస్ సర్పంచ్ సుంకరి అక్కయ్య , సీహెచ్‌వో అప్పలకొండ, హెచ్‌వీ నిర్మల,సిబ్బంది, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

### బడుగు బలహీన వర్గాల సంక్షేమమే మోడీ లక్ష్యం



**నెల్లిమర్ల, జూన్ 24, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ పరిపాలన సాగిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ చెప్పారు. కేంద్రంలో మోదీ సారథ్యంలోని బీజేపీ సుపరిపాలనకు 11 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా నెల్లిమర్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం సభ నిర్వహించారు. సభలో పాల్గొన్న రాజేష్ వర్మ మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్రం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. రైతులకు ప్రతి ఏటా పీఎం కిసాన్ పథకం ద్వారా నగదు అందజేస్తోందని చెప్పారు. ఇళ్ళు లేని నిరుపేదలకు పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా గృహాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా నాణ్యమైన బియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని రాజేష్ వర్మ సూచించారు. బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బూర్లే శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శులు చందక గోవింద్, ఆల్తి నల్లిబాబు, జిల్లా కార్యదర్శి నడిపేన నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### నెల్లిమర్ల గురుకులం విద్యార్థులకు ఏడు ట్రిపుల్ ఐటీ సీట్లు




**నెల్లిమర్ల, జూన్ 24, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులకు ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీలో ఏడుగురు విద్యార్థులకు సీట్లు వచ్చాయి. ఈ పాఠశాలలో పదోతరగతి చదివిన యసశ్రీ(నూజివీడు), వాగ్దేవి(ఇడుపులపాయ), రమాదేవి(ఒంగోలు), స్వప్న, సత్యవేణి, భాగ్యశ్రీ, లిఖిత శ్రీకాకుళం కళాశాలల్లో సీట్లు సాధించారు. ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీబీ రావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

### 65 ఏళ్ల వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్: ఎమ్మార్వో



**మెరక ముడిదాం , జూన్ 24, మేజర్ న్యూస్:** 65 ఏళ్ళు దాటిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని మండల రేషన్ డీలర్లకు ఎమ్మార్వో ఎ.సులోచనా రాణి ఆదేశించారు. మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో సి యస్ డి టీ నాగలక్ష్మి, మండల డీలర్లుతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు మరియు వికలాంగులకు వారి ఇంటి వద్దకు తీసుకెళ్లి రేషన్ పంపిణీ చేయాలని మరియు ఈకేవైసీ పెండింగ్ ఉంటే దాన్ని కూడా పూర్తి చేయాలని కోరారు. రేషన్ పంపిణీ కార్యక్రమం అనంతరం 26వ తేదీ నుంచి 30 తేదీ వరకు వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్ద వేలిముద్ర వేసి సరుకులు తీసుకెళ్లి ఇవ్వాలని అన్నారు. ఎవరైనా ఎండియు ఆపరేటర్ ద్వారా సరుకులు పంపిణీ చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కెంగువ.శ్రీనివాసరావు మరియు మండల ప్రెసిడెంట్ జయ సింహనాయుడు వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ మరియు మండలంలోని అందరు డీలర్స్ పాల్గొన్నారు.

## అశేష అభిమానులు, ప్రజలు మధ్య ఎమ్మెల్యే బేబినాయన పుట్టిన రోజు వేడుకలు





**బొబ్బిలి జూన్ 24 మేజర్ న్యూస్:** బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పుట్టిన రోజు వేడుకలు అశేష అభిమానులు, ప్రజలు మధ్య మంగళవారం పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయానికే నియోజకవర్గం నుంచి ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కోట వద్ద కు చేరుకొని ఎమ్మెల్యే బేబినాయన కు పూలు దండలు,బొకేలతో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు కోలాహలం మధ్య ఎమ్మెల్యే బేబినాయన సుమారు వంద కేజీల కేక్ ను కట్ చేసారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు, మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్,పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, రౌతు రామమూర్తి నాయుడు, సుంకరి సాయి రమేష్ తో పాటు బొబ్బిలి, రామభద్రపురం, తెర్లాం, బాడంగి మండలం మరియు బొబ్బిలి పట్టణం నుంచి అనేక మంది కౌన్సిలర్ లు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

### నేడు నెలిమర్ల గురుకులంలో

# మిగులు సీట్ల భర్తీకి రాత పరీక్ష

### గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సత్యవతి వెల్లడి



**గరుగుబిల్లి, జూన్ 24 ,మేజర్ న్యూస్:** గరుగుబిల్లి మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాల మరియు కళాశాలలో 2025 - 2026 విద్యా సంవత్సరంకు ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిదవ తరగతిలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ రాత పరీక్ష నెలిమర్ల బాలికల గురు కులంలో బుధవారం నిర్వహించడం జరుగుతుందని గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సత్యవతి వెల్లడించా రు.6వ తరగతి,7వ తరగతులకు సంబంధించి ఉదయం 10 గంటల నుండి 11గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 8వ తరగతికి మరియు 9వ తరగతికి సంబంధించి మధ్యా హ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు పరీక్ష జరుగుతుందని ఈమేరకు దరఖాస్తులు చేసుకున్న వారు రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉందని ప్రిన్సిపాల్ సత్యవతి పేర్కొ న్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యా ర్థులు ఒక గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరు కోవాల్సి ఉందని ప్రిన్సిపల్ సత్యవతి తెలిపారు.రాత పరీక్షకు హాజరయ్యే వారు నిర్దేశించిన సమయంలోగా నెలిమర్ల బాలికల గురుకుల%శీ%కు చేరుకోవాల్సి ఉందని వెల్లడించారు.

## బంగారం పతకంతో తిరిగి రావాలి: పల్లా



**పాలకొండ, జూన్ 24, మేజర్ న్యూస్:** అండర్ 18 కబాడీ పోటీలకు నేషనల్ (బాలుర) పోటీలలో బంగారం పతకం తో తిరిగి రావాలని మన్యం జిల్లా కబడ్డీ గౌరవ అధ్యక్షులు పల్ల కొండలరావు అన్నారు. కబడ్డీ పోటీలలో పాల్గొనడానికి పాలకొండ నుంచి వైజాగ్ కబాడీ టీం బయలు దేరింది. అండర్ 18 కబాడీ టీంకు కిట్ బ్యాగులు పాలకొండ టిడిపి నేత పల్లా కొండలరావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా చిన్నతనం నుంచి కబాడీ అన్న బ్యాట్మెంటన్ అన్న నాకు చాలా ఇష్టం అది ఆడదామన్నా ఆడిస్తానన్న నేను ముందుంటానని కళాఖండిగా పాలకొండ పట్టణ టిడిపి నేత పల్లా కొండలరావు చెప్పారు. పల్లా బాబ్జి సూరమ్మ పేర్లు శిరస్థాయిగా నిలబడాలని ఆ తల్లిదండ్రుల పేరు మీద ఈ కార్యక్రమం పెట్టినందుకు ఆ తల్లిదండ్రులకు మేము ఎంతో రుణపడి ఉంటామని ఇన్ని రోజులు కబాడీ టీం కి వచ్చిన స్టూడెంట్ లు ఈ అవకాశాన్ని కల్పించిన పల్లా కొండల రావు గారికి అభినందనలు తెలియజేసుకున్నారు.ఈ టీము బయలుదేరేముందు రిటైర్ పిఈటి రెడ్డి మాస్టర్ మన్యం జిల్లా కబాడీ ప్లేయర్ అసోసియేషన్ సెక్రెటరీ వెన్నపు చందర్రావు సత్య సాయి స్కూల్ అధినేత దూబ వెంకటరమణ అభినందనలు తెలియజేసి మన ఆంధ్రప్రదేశ్ కు బంగారం పతకం తేవాలని సాగ నంపారు.

## మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి : ఎక్సైజ్ సీఐ





**చీపురుపల్లి జూన్ 24 మేజర్ న్యూస్:** మాదక ద్రవ్యాల వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా మాదక ద్రవ్యాలను సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు గురై కుటుంబానికి పెద్దదిక్కుని కోల్పోతున్నారని దీని కారణంగా కుటుంబాలు వీధిన పడవలసిన దుస్థితి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడపకూడదని పిలుపునిచ్చారు. ప్రధానంగా ఆటో డ్రైవర్లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ జి గిరీష్, సిబ్బంది తోపాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యమే ముద్దు




**బొబ్బిలి, జూన్ 24: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణంలోని రాజా కాలేజీలో మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాలు నిర్మూలన కొరకు విద్యార్థులతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాలు కు యువత బానిస అవడం వలన వచ్చే నష్టాలు నీళ్ళు గురించి దానివల్ల సమాజానికి మరియు దేశానికి జరిగే నష్టం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పామోటి చిన్నం నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ బి. రాముడు, రాజా కాలేజ్ ప్రిన్సిపాల్ వీరేంద్ర కుమార్ గారు, రాజా కాలేజ్ పి.డి ప్రభాకర్ గారు, కంప్యూటర్ అధ్యాపకులు శరత్ గారు,ఎక్సైజ్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ సూపర్ స్పెషాలిటీ పరీక్షల్లో సత్తా చాటిన వినోద్‌కుమార్



**పాలకొండ, జూన్ 24, మేజర్ న్యూస్:** పాలకొండ పట్టణానికి చెందిన వినోద్‌కుమార్ ఎయిమ్స్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలో సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంగా ఆలిండియా 11వ ర్యాంకు సాధించాడు. వినోద కుమార్ తండ్రి దండా గణపతేశ్వరరావు పాలకొండలో ఆర్ఎంపీ వైద్యుడు. తల్లి దండా పద్మకుమారి గృహిణి. వినోద్‌కుమార్ 1 నుంచి 6వ తరగతి వరకు పాలకొండలోని సన్‌ఫ్లవర్ స్కూల్‌లో, 7 నుంచి 10వ తరగతి వరకు వివేకానంద స్కూల్‌లో, ఇంటర్ బైపీసీ వైజాగ్‌లో, ఎంబీబీఎస్ శ్రీకాకుళం రిమ్స్‌లోను, ఎం.ఎస్ జనరల్ సర్జన్ తిరుపతి శ్రీ వేంకటేశ్వర మెడికల్ కాలేజీలోను చదవి రాగోలులోని జేమ్స్ హాస్పిటల్‌లో సీనియర్ రెసిండెంట్ గాను చేశారు. ఈ ఏడాది మేలో జరిగిన ఎయిమ్స్ సూపర్ స్పెషాలిటీలో ఎంసీహెచ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీలో ఆలిండియా 11వ ర్యాంకు సాధించాడు. వినోద్‌కుమార్‌కు స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు.

## రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన యువకుడు



**సీతానగరం జూన్ 24 మేజర్ న్యూస్:** మండలంలో చినబోగిల గ్రామానికి చెందిన సవరపు మనోజ్ (19) రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. బొబ్బిలి రైల్వే పోలీసులు బి ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం జనరల్ టికెట్ తో గుంటూరు రాయగడ ఎక్స్ప్రెస్ ట్రైన్ లో ప్రయాణం చేస్తూ జగ్గు నాయుడు పేట సమీపంలో ప్రమాదవశాత్తు రైలు నుండి జారి పడిపోవడం జరిగింది . గాయాలతో ట్రాక్ పక్కన పడి ఉన్న యువకున్ని రైల్వే కీమాను గుర్తించి స్థానిక గేట్ మాన్ కి సమాచారం ఇవ్వడంతో అప్పటికే స్థానికులకు తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకున్న కొంతమంది చినబోగిలి గ్రామానికి చెందిన సవరపు మనోజ్ గా యువకున్ని గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం జరిగింది. 108 వాహనం ద్వారా పార్వతీపురం హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది . మృతుడు ఇంటర్ పూర్తిచేసి ఈమధ్య బిఎస్సి నర్సింగ్ కోసం ఎంసెట్ రాశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం



**విజయనగరం టౌన్, జూన్ 24, మేజర్ న్యూస్:** అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహో త్సవం ఘనంగా జరిగింది. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జరిగిన కార్యక్రమంనకు సంఘం అధ్యక్షులు కుమ్మరి గుంట శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముందుగా వాసవి మాత విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు సహకారంతో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరయిన ఆంధ్రప్రదేశ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యన్నారాయణ నూతన కమిటీ అధ్యక్షులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, కార్యదర్శి వల్లంపాటి ఉపేంద్ర, కోశాధికారి కట్టమూరి రత్నారావు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రామ సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఐకమత్యంగా వుండాలని, వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకునే విధంగా అందరూ కలసి మెలసి వుండాలని, రాజకీయాలలోకి ఆర్యవైశ్యులు అడుగుపెట్టాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘము కార్యదర్శి డిమ్స్ రాజు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏడుకొండలు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సలహాదారు ఆలవెల్లి శేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెత్సా సత్యన్నారాయణ మూర్తి, యువజన సంఘం అధ్యక్షులు ఆరిశెట్టి సందీప్, పచ్చిగుళ్ల రామా, హనుమాన్ శెట్టి నానాజీ, మాచర్ల చంద్రశేఖర్ గుప్త పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




**పాయకరావుపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** పాయకరావుపేటలో మంగళవారం ఎంపీపీ ఇసరపు పార్వతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొని పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.జయప్రకాశ రావు,జడ్పీటీసి లంకా సూరిబాబు,వైస్ ఎంపీపీ దనిశెట్టి మాధవి,మండల పరిషత్ సూపర్డెంట్ సిహెచ్.ఆర్.కే.వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతురాజు బాబు పండగ మహోత్సవం



**మునగపాక, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామంలో పోతురాజు బాబు పండగ సందర్భంగా మంగళవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, మొల్లేటి శంకర్, మొల్లేటి వినోద్, మొల్లేటి నాయుడు, పావడ నాగేంద్ర, పల్లి అప్పలనాయుడు, విల్లూరి సత్తిబాబు, కాండ్రేగుల రామ అప్పారావు, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు, అలాగే స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సోదరుడు ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కన్వీనర్ సుందరపు వెంకట సతీష్, ఎంపీ సీఎం రమేష్ ఆఫీస్ ఇంచార్జ్ విజయ్, పోతురాజు బాబు దర్శించుకుని పూజను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశు రాం, మొల్లేటి ఆనంద్, సూరిశెట్టి శివాజీ,మొల్లేటి గణేష్, పల్లి నర్సింగరావు, పల్లె అప్పలరాజు, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆది, తదితరులు పాల్గొన్నారు, ఈ పండుగ మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై పి ప్రసాదరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు, మండలంలో సమస్యాత్మక గ్రామంలో ఒకటైన ఉమ్మలాడ గ్రామము ముందస్తుగా సీఐ ధనుంజరావు మీటింగ్ ఏర్పాటు చేసి పండగ ఉత్సవం పార్టీలకు, కులాలకు మతాలకు అతీతంగా ఐక్యమత్యంగా అందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని సూచించారు

## నవోదయంకు రావికమతం నూకాంబిక విద్యార్థి

**రావికమతం, జూన్ 24, మేజర్‌న్యూస్:** స్థానిక నూకాంబిక స్కూల్ కు చెందిన విద్యార్థి దౌర్లు ధనరాజ్ కు సీటు లభించింది. గుడ్ గ్రామానికి చెందిన ఈ విద్యార్థి స్థానిక నవోదయ పాఠశాలలో చదువుతున్నారు. నవోదయ పాఠశాల ఆరవ తరగతి ప్రవేశానికి ఈ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఏడాది జనవరిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు. వీరిలో ధనరాజ్ ఉన్నత ప్రతిభ కనబరచడంతో సీటు లభించిది. సంబంధిత ఉత్తర్వులు మంగళవారం పాఠశాలకు చేరేయి. ప్రభుత్వ రంగ పాఠశాల నవోదయ విద్యాలయంలో సీటు పొందిన ధనరాజ్ ను కరస్పాండెంట్ ఎల్విఎన్ మూర్తి, కోచ్ కోదండరాం, ఉపాధ్యా సిబ్బంది అభినందించారు.



## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థలాన్ని మంజూరు చేయాలి

**పాయకరావుపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** పాయకరావుపేటలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థలాన్ని మంజూరు చేయాలని పాయకరావుపేట టౌన్ ఎలక్ట్రికల్ ఏ.ఈ మహంకాళేశ్వరరావు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కోరారు.స్థలం మంజూరు చేయాలని మూడు నెలల క్రితమే తహసిల్దార్ కు ప్రపోజల్ ఇచ్చినట్లు తెలిపారు. పట్టణ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో రెండు మూడు ఏళ్ళలో విద్యుత్ అదనపు లోడ్ పెరిగి సమస్యలు వస్తాయని అందువల్ల సబ్ స్టేషన్ నిర్మాణం అవసరమని తెలిపారు.స్థలం కాకుండా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు సుమారు రూ.3 కోట్లు అవుతుందని అన్నారు. రూ.కోటి 20 లక్షల విద్యుత్ బకాయిలు పంచాయతీ నుండి పెండింగ్ ఉన్నట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు.పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం 2 కిలోవాట్ల సామర్థ్యానికి 60 శాతం అంతకు పైబడిన యూనిట్లకు 40 శాతం మొత్తం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు.స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## కన్నుల పండుగగా మొదమాంబ అమ్మవారి వార్షికోత్సవం



**రావికమతం, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం గ్రామ దేవత మోదమాంబ అమ్మవారి వార్షికోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా మొదమాంబను ఈ ప్రాంత వాసులకు అపార నమ్మకం. ఈ కారణంగా తెల్లవారుజా మునుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకున్నందుకు బారులు తీరారు. వీరికి అవసరమైన సౌకర్యాలను ఉత్సవ కమిటీ కల్పించింది. ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు గెంజి నాగేశ్వరరావు, ముక్కా రామసూరి, నెట్ శ్రీను తదితరులు భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజన కొండ నాయుడు, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, కన్నంపేట మాజీ ఎంపీటీసీ బంటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటి లో సీట్లు



**రాధిక పదం, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ లో సీట్లు కేటాయిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యేయి. ఈ ఏడాది మార్చిలో పాల్గొన్న పదవ తరగతి ఫలితాలు ఆధారంగా సీట్లు కేటాయించారు. రావికమతం జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి పదవ తరగతి పరీక్ష వ్రాసిన మడగల ప్రణీతశ్రీ, మచ్చకర్ల సృజన, చిలక చిలక హైస్కూల్ లో పది పరీక్షలు రాసిన పసుపులేటి గాయత్రి, మరుపాక ఏపీ మోడల్ స్కూల్ లో పదవ తరగతి పరీక్షలు రాసిన ఇజ్జి ధనలక్ష్మి, సేనాపతి తనూజ్ లు శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు ఆయా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి వి శ్రీనివాస్, విజయశ్రీ , మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీల్ తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల సిబ్బంది, సహచర విద్యార్థులు అభినందించారు.

## ఐఐటీకి ఆరుగురు విద్యార్థులు ఎంపిక



**మునగపాక, జూన్ 24, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగపాక హైస్కూల్లో పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవడం ద్వారా ఐఐటి లో ఆరుగురు విద్యార్థులు సీటు సాదించారు ., ఆడారి లక్ష్మి గణేష్,ఆడారి మౌనిక అన్నపూర్ణ,పెంటకోట సుమశ్రీ, టెక్కలి భాగ్యశ్రీ,బుదిరెడ్డి రేణుక, గనిరెడ్డి సౌజన్య ఈ ఆరుగురికి ఐఐటి లో సీట్లు రావడం జరిగినది. నలుగురు మునగపాక , ఇద్దరు ఒంపోలు గ్రామాలకు చెందిన వారు. వీళ్ళందరికీ కూడా మునగపాక గ్రామ పెద్దల , రైతులు , తల్లిదండ్రులు మరియు స్కూల్ కమిటీ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు మాత్రమే ఉంటుందని ప్రకటించిన పిదప ఇప్పుడు త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థులలో ఎక్కువ శాతం ఐదవ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలలో చదువుకుని తర్వాత ప్రభుత్వ పాఠశాలకి మారి ఈరోజు త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించుకోవడం వారికి జగన్మోహన్ రెడ్డి ద్వారానే ఈ కల సాకారం అయిందని అన్నారుఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు , జడ్పీటిసి సభ్యులు పెంటకోట సోమ సత్యనారాయణ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ , మునగపాక మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు , జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం , మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు , తెలుగుదేశం పార్టీ మండల నాయకులు దాడి ముసిలినాయుడు , పెంటకోట శ్రీరామమూర్తి , గ్రామీణ యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్ , ఆడారి గణేష్ , విద్యార్థుల తల్లిదండ్రులు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత మండలాల్లో బదిలీలు ప్రక్రియ చేపట్టాలని సచివాలయం ఉద్యోగులు నిరసన



**పాయకరావుపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సొంత మండలాల్లో బదిలీలు ప్రక్రియ చేపట్టాలని మండలంలోని గ్రామ సచివాలయం ఉద్యోగులు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.సచివాలయం ఉద్యోగుల బదిలీలు,రేషనలైజేషన్ కోసం విడుదల చేసిన జీవో నెంబర్ 5 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో జయ ప్రకాష్ రావుకు అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,వివిధ శాఖల సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐఐఐటి సంస్థకు ఎంపికయిన విద్యార్థులు









**నందిగాం, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలం లోలఖిదాసుపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన విద్యార్థి, షైనింగ్ స్టార్ అవార్డు గ్రహీత బాలక.జస్వంత్ సాయి మంచి మార్కులు సాధించడంతో ఐఐఐటీ నూజివీడు, క్యాంపస్ నందు సీటు సాధించారు.నందిగాం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన టెకి.చందన .మంచి మార్కులు సాధించడం తో శ్రీకాకుళం లో సీట్ సాధించటం తో వీరి కుటుంబాల్లో ఆనంద్ భాష్పాలు వెరిసాయి. గిన్ని అనుష్క కనితిపూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివి మంచి మార్కులు సాధించి నూజివీడు ఐఐఐటి లో సీటు సాధించగా, మరొక విద్యార్థి టి. గణేష్ దత్త పెద్ద తామరాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతూ మంచి స్కోర్ సాధించడం వలన ఆర్.కె వాలీ ఇడుపులపాయ ఐఐఐటి లో సీట్ సాధించారు.. వీరిని మండల విద్యా శాఖాధికారి మరియు ఇరువురు ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఐఐఐటీ విద్యాసంస్థ మంచి ప్రఖ్యాత సంస్థ అని అందులో సీట్లు పొందటం గొప్ప విషయమని. ఈ విద్యార్థిలు అక్కడ కూడా మరింత బాగా చదివి పాఠశాలకు, తల్లితండ్రులకు పేరుతేవాలని మంచి స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈకార్యక్రమములో ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థిలు ను అభినందించారు.

## ట్రిపుల్ ఐటి కి మెట్టూరు విద్యార్థులు ఎంపిక

### అత్యధిక సీట్లు సాధించిన మెట్టూరు పాఠశాల




**కొత్తూరు, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలో గల మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటి కి ఎంపికయ్యారు. మండలంలో ఒకే పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపికైన ఘనత మెట్టూరు హైస్కూల్ సాధించింది.యన్ లోకేష్ (ఒంగోలు)బి ఉదయ్ కుమార్ (శ్రీకాకుళం ) బి హరిణి , యల్ లావణ్య ,యస్ శ్రావ్య , నూజివీడు ట్రిపుల్ ఐటి కి ఎంపికయ్యారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మెట్టూరు ఉన్నత పాఠశాల మండలంలో టాపర్ గా నిలిచింది. నివగాం జడ్ పి ఉన్నత పాఠశాల కు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటి ఎంపికయ్యారు. కలమట హర్షవర్ధన్ (శ్రీకాకుళం ) బోడసింగి వంశీ (ఇడుపులపాయ) కు ఎంపికయ్యారు. నివగాం ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం లో నిలిచింది.ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి పి గౌతమ్ ట్రిపుల్ ఐటి ఎంపికయ్యారు. ఈ ఏడాది మెట్టూరు నుండి ఎక్కువ మంది ట్రిపుల్ ఐటి ఎంపిక కావడం తో దేశం పార్టీ జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు అభినందనలు తెలిపారు. మెట్టూరు హెచ్ యం డి లక్ష్మీ నరసింహం, నివగాం హెచ్ యం గెడ్డవలస రాఘవరావు, కొత్తూరు హెచ్ యం వై గోవిందరావు విద్యార్థులను అభినందించారు.

## ట్రిపుల్ ఐటీకి ఆరుగురు బ్రాహ్మణతర్లా విద్యార్థులు




**పలాస, జూన్ 24, మేజర్‌న్యూస్:** పలాస మండలం బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు జి. నిరోషా(నూజివీడు),సీహెచ్. హర్షిత(నూజివీడు),పి.బాలకృష్ణ (నూజివీడు), బి.హేమంత్ (శ్రీకాకుళం),ఎస్.ప్రణీత్ సాయి (ఇడుపల పాయ),ఎస్. ప్రణతి (శ్రీకాకుళం) ట్రిపుల్ ఐటీకి ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీరిని అభినందించారు.వక్తలు ప్రసంగిస్తూ... వీరిని స్ఫూర్తిగా తీసుకొని వచ్చే విద్యా సంవత్సరంలో మరింత ఎక్కువ మంది ఎంపిక కావాలని,అలాగే ఈ విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలకు అధిరోహించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తారకేశ్వర పండా ఆధ్వర్యంలో జరగగా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి ఆప్తుడిని కోల్పోయాను!

### నీలకంఠం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి శివాజీ



**పలాస, జూన్ 24, మేజర్‌న్యూస్:** పలాస మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ కొల్లకోట నీలకంఠం మరణం నాకు అత్యంత బాధాకర, విచారకరమైన సంఘటన అని మాజీ మంత్రి గౌతు శివాజీ పేర్కొన్నారు.సీనియర్ టిడిపి నాయకులు నీలకంఠం మరణించిన విషయం తెలుసుకొని పలాస లో గల వారి కుటుంబ సభ్యులను శివాజీ మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా నీలకంఠంతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.నాన్నగారి హయాం నుండి గౌతు కుటుంబానికి నీలకంఠం అత్యంత సన్నిహితులు ఆత్మీయుడని పేర్కొన్నారు.పలాస పంచాయతీ మాజీ అధ్యక్షులుగా నాకు పలాస మండలంలో రాజకీయ ఇబ్బందికర పరిస్థితులలో మార్గదర్శిగా నిలచి అండదండగా నిలచి నడిపించిన అన్నగారు కొల్లకోట నీలకంఠం అని పేర్కొన్నారు.అటువంటి వ్యక్తి పుణ్య లోకాలకు వెళ్లారని తెలిసి మా కుటుంబం చాలా భాదపడ్డాము వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుడిని కోరుకుంటున్నాను.నీలకంఠంగారు లేని లోటు వారి కుటుంబానికి రానియ్యకుండా ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించి వలసినదిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు.శివాజీ తో పాటు ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,లొడగల కామేశ్వరరావు,పీరికట్ల విఠల్ రావు,గురిటి సూర్యనారాయణ,డొక్కరి శంకర్,గోళ్ళ చంద్రరావు,కొరికాన శంకర్, అప్పారావు,నరసింహులు ఉన్నారు.

## సచివాలయ ఉద్యోగుల బదిలీల జిఓ సవరించండి


### యంపిడిఓ కార్యాలయం ఎదుట సచివాలయ ఉద్యోగులు ఆందోళన

### సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేత



**కొత్తూరు, జూన్ 24, మేజర్‌న్యూస్:** సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం జరీ చేసిన జిఓ 5 ను సవరించి సొంత మండలాలలో బదిలీలకు అవకాశం కల్పించాలని కోరుతూ యంపిడిఓ కార్యాలయం వద్ద సచివాలయ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సచివాలయాలు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కావస్తున్న జాబ్ చార్ట్, ప్రమోషన్ ఛానల్ లేదని , ఇటీవల హేతుభద్దీకరణ చేయగా మిగిలిన ఉద్యోగులు ఏం చేస్తారో ప్రభుత్వం వెల్లడించ లేదని ఉద్యోగులు ఆరోపించారు.ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన రేషనలైజేషన్ లో భాగంగా రెండు మూడు సచివాలయాలు కలిపి ఒక క్లస్టర్ చేశారని ,అందువల్ల పలు ఇంజనీరింగ్ శాఖల పనుల ఒత్తిడి తీవ్రంగా ఉందని , ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సంఖ్య తగ్గించన్నారు. రేషనలైజేషన్ లో మిగులు చూపిన ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఏ విధంగా ఎక్కడ పోస్టింగ్ ఇవ్వనున్నారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సచివాలయ ఉద్యోగులు తెలియ జేయాలని అన్నారు. నిరసన అనంతరం యంపిడిఓ వి నీరజ ఇంజనీరింగ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల బిసి సెల్ అధ్యక్షులు గా కోయిలాపు



**కొత్తూరు, జూన్ 24, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల బిసి సెల్ అధ్యక్షులు గా కోయిలాపు సంజీవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు క్యాంపు కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో సంజీవ రావును ఎన్నుకొన్నారు. ఈ సందర్భం గా సంజీవరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గోవిందరావు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కి కృషిచేస్తానని అన్నారు. ప్రభుత్వం బిసి ల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషిచేస్తానని అన్నారు. బిసి సెల్ అధ్యక్షులు గా నియమించిన ఎమ్మెల్యే గోవిందరావు కు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## ఇస్కాన్ శ్రీ కృష్ణ మందిరంలో వాక్ టాక్ మ్యాగజైన్ ఆవిష్కరణ!

**సాగర్ నగర్, జూన్ 24, మేజర్‌న్యూస్:** సాగర్ నగర్ సముద్ర తీరాన కొలువైయున్న ఇస్కాన్ " శ్రీ కృష్ణ మందిరం" ఆవరణలో వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ ఏరియా 1 ఉపాధ్యక్షులు డా. డి.డి.నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని వాకర్స్ ఇంటర్నేషనల్స్ డిస్ట్రిక్ట్ 101మంత్లీ మేగజైన్ "వాక్ టాక్" ను ఆవిష్కరించారు. డా.డి.డి. నాయుడు ప్రసంగిస్తూ మరే జిల్లాలో లేని విధంగా 101 డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్ చేస్తున్న కృషి అద్వితీయమని, వాకర్స్ క్లబ్బుల సమగ్ర సమాచారాన్ని వినూత్నంగా అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో వాక్ టాక్‌ను తీర్చిదిద్దుతున్నారన్నారు. గొడుగు వాకర్స్ అసోసియేషన్ సేవలను, సహకారాన్ని డా.నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర వ్యాప్తంగా 12 వాకర్స్ క్లబ్స్ నుండి 50 మంది ప్రతినిధులు, పూర్వ గవర్నర్స్ వై.వి.నరసింగరావు, లక్ష్మీరెడ్డి, టి.రంగారావు, కేబినెట్ కేబినెట్ కార్యదర్శి ఆర్.ఆర్.ఎస్. మహేష్, ప్రతినిధులు కె. మాధవి, సి హెచ్. శ్రీనివాస రాజు, వంశీ చింతలపాటి, పాల్గొని ద్వారకానాథ్ సేవలు స్లాఘ నీయమన్నారు.ఈ వేడుకలోవాకర్స్ క్లబ్ మురళీనగర్, మహిళా వాకర్స్ ,మాధవధార, శ్రీ స్టార్ వాకర్స్ , శ్రీ స్టార్ వనితా వాకర్స్, ఫైవ్ స్టార్ ఈవెనింగ్ వాకర్స్, ఎస్. వి.ఎల్.ఎన్. వాకర్స్, హెల్తీ వాకర్స్ అసోసియేషన్, హెల్త్ వాకర్స్, ఫ్రెండ్స్ వనితా వాకర్స్, యూనివర్సల్ యూత్ వాకర్స్, ఈస్ట్ షిర్డీ వాకర్స్, బీచ్ వాకర్స్ అసోసియేషన్, వాకర్స్ హెల్త్ క్లబ్స్ కు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి చిట్టివలస విధ్యార్థులు ఎంపిక




**భీమునిపట్నం, జూన్ 24, మేజరన్యూస్:** జీవీఎంసీ 1వ వార్డు పరిధి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చిట్టివలస కు చెందిన ముగ్గురు విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ మొదటి దశ ఫలితాల్లో సీట్లు లభించడం జరిగింది. మాదా బత్తుల వర్షిణి , బి. ఒలీవా , సి.హెచ్.లాస్య శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ లో ఎంపిక కాబడ్డారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శివ జ్యోతి, పూర్వ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రోజామణి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## రూపాకుల రవికుమార్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ నమో భారత్ ఇంటింటి కార్యక్రమం




**పద్మనాభం, జూన్ 24, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలోని అనంతవరం,కొవ్వాడ పంచాయతీలలో ఇంటింటికి ప్రధాని మోడీ నమో భారత్ కార్యక్రమ ప్రచారాన్ని పద్మనాభం మండల బిజెపి అధ్యక్షులు తమటపు నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్,పద్మనాభం మండలం ఇంచార్జ్ రూపాకుల రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని 11 సంవత్సరాల ప్రధాని మోడీ పాలనలో దేశం పురోభివృద్ధి, సంక్షేమం,500 పైగా పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.ముఖ్యంగా 1486 కోట్ల ఖర్చుతో చీనాబ్ నదిపై ప్రపంచంలోనే ఎత్తైన 359 మీటర్ల వంతెన నిర్మించారన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య పథకం ఆయుష్మాన్ భారత్,డిజిటల్ చెల్లింపులో సింగపూర్, మలేషియా, ఫ్యాన్స్, ఇండోనేషియా దేశాల కంటే భారతదేశం మొదటి స్థానంలో ఆదర్శంగా నిలిచిందని రవికుమార్ పేర్కొన్నారు.అలాగే ఆధునిక వసతులతో13రైల్వేస్టేషన్ల పునర్నిర్మాణం,స్వదేశీ టెక్నాలజీతో దేశంలోనే మొదటి అధిక వేగం గల బుల్లెట్ ట్రైన్,400 వందే భారత్ ట్రైన్స్ దాని మోడీ ప్రవేశపెట్టారని తెలిపారు.మహిళా సాధికారతే లక్ష్యంగా 33% మహిళా రిజర్వేషన్లకు చట్టబద్ధం చేసి మొదటిసారిగా మహిళలకు డిఫెన్స్ అకాడమిలో ప్రవేశం,డ్రోన్స్ ద్వారా మందులు పిచికారి చేసేందుకు మహిళలకు శిక్షణ,విద్యార్థులకు 100% నాణ్యమైన విద్య అందించడం,బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు బదులుగా దేశంలో మూడు భారతీయ న్యాయ సహిత చట్టాలను ప్రవేశపెట్టారని తెలిపారు.ప్రపంచ ఆర్థిక అభివృద్ధిలో భారతదేశ నాలుగవ స్థానాన్ని సాధించిందంటే భారత ప్రధాని మోడీ ఘనతే అని రూపాకుల రవికుమార్ పేర్కొన్నారు.ఇదిలా ఉండగా బిజెపి మండల అధ్యక్షులు తమటపు నాగమణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ,సుస్థిరత కోసం ప్రత్యేక ప్రణాళిక,పీఎంఈ యోజన పథకం ద్వారా 14 రాష్ట్రాలలో 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 7293 ఎలక్ట్రిక్ బస్సులు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.ప్రహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను, ఉగ్రవాదులను మట్టి పెట్టి దేశంలో జాతీయ భద్రతే ముఖ్యమని ప్రపంచ దేశాలకు ప్రధాని నరేంద్ర మోడీ చాటి చెప్పారని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు సిరిపరపు వెంకటరావు, కలగర్ల పేర్రాజు,ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు,పాలూరి కృష్ణారావు,దళిత మోర్చా అధ్యక్షులు కడితి ఈశ్వరరావు,అనంతవరం బిజెపి క్రియాశీల సభ్యులు చప్ప కృష్ణ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థినిలను సత్కరించిన గాజువాక సీఐ





**గాజువాక, జూన్ 24, మేజర్‌న్యూస్:** గాజువాక ఉన్నత పాఠశాలలో పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులను ప్రాఫిట్ షూ కంపెనీ ఎండీ బి.ఎస్.కోటేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం గాజువాక ప్రాఫిట్ షూ షోరూంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న గాజువాక లా అండ్ ఆర్డర్ సిఐ పార్థసారథి విద్యార్థులను సత్కరించారు. పదవ తరగతిలో 585 మార్కులు సాధించిన నవ్యశ్రీ, అలాగే 580 మార్కులు సాధించిన వెన్నెల లను ఘనంగా సత్కరించి ప్రోత్సాహకాలను అందచేశారు. అనంతరం విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రసన్నను కూడా సత్కరించి గౌరవించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సిఐ పార్థ సారథి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులు అధిక మార్కులు సాధిస్తూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఎదుగుతుండటం సంతోషకరం అన్నారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటుచేసుకుని లక్ష్యం వైపు సాగాలని సూచించారు. అదేవిధంగా ప్రాఫిట్ షూ కంపెనీ యాజమాన్యం కూడా సామాజిక బాధ్యతగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ సత్కరించడం మంచి పరిణామం అన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సామాజిక వేత్త బుద్ధ అప్పలనాయుడు విద్యార్థులకు తన సొంత నగదును ప్రోత్సాహకంగా అందచేశారు.. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాఫిట్ షూ గాజువాక షోరూమ్ ప్రతినిధులు మేనేజర్ ఎల్లపు రాము, గుడివాడ శ్రీనివాసరావు, ఎస్.కే.షఫీ, ఎం. మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ నాయకుడిని పరామర్శించిన చిన్న శ్రీను



**పద్మనాభం, జూన్ 24, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పద్మనాభం పంచాయతీ సర్పంచ్ తాలాడ పాప భర్త తాలాడ పద్మనాభం (పద్దు ) ఇటివల ప్రమాదానికి గురవడం జరిగినది. విషయం తెలిసిన స్థానిక వైయస్ఆర్సీపీ బీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తాలాడ పద్దు స్వగృహానికి వెళ్లి అతనిని పరామర్శించడం జరిగినది. అతని ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కూడా ర్యాలీలో పాల్గొన్నప్పుడు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం దూర ప్రాంతాలకు ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా పార్టీకి సంబంధించిన ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. అదేవిధంగా కూటమి నాయకుల నుండి కూడా ఎలాంటి ఇబ్బందికర పరిస్థితిలు ఎదురైనా తనతోపాటు,స్థానికంగా ఉంటున్న నాయకులు అందరం కూడా మీకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, బుగత సత్యనారాయణ, పద్మనాభ స్వామి, గాడు అప్పలనాయుడు, సుంకరి నారాయణరావు, నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మొల్లి హేమలత వినతితో రైతు బజార్‌ను సందర్శించిన తహసీల్దారు, జోనల్ కమిషనర్



**మధురవాడ, జూన్ 24, మేజర్‌న్యూస్:** మధురవాడ రైతు బజార్ దగ్గర నిత్యం రద్దీతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడం వలన స్థానిక కార్పొరేటర్ మొల్లి హేమలత భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఈరోజు చినగదిలి మండలం తసిహీల్దార్ పాల్ కిరణ్ మరియు జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమాహాలక్ష్మి రైతు బజార్ ప్రాంతాన్ని పరిశీలించారు. మధురవాడ ప్రాంతం జనాభా పరంగా రోజు రోజుకు పెరగడం వలన ట్రాఫిక్ సమస్య రానురాను పెరుగుతుంది. ముఖ్యంగా రైతు బజార్ దగ్గర ఆఫీసులకు,రోజువారీ పనులకు,పాఠశాలలకు వెళ్లే వారికి నిత్యం ఇబ్బందులు పడవలసిన పరిస్థితి కలుగుతుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఈరోజు చినగదిలి తహసిల్దార్ మరియు జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి రైతు బజార్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఈరోజు అధికారులతో రైతుబజార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, ఈ ఈ శాంతి రాజు ,ఏఈ శ్రీనివాసరావు, మండల సర్వేయర్, ఏసీబీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ వార్డ్‌లో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి



**మధురవాడ, జూన్ 24, మేజర్‌న్యూస్:** ఐదవ వార్డ్ లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు సత్వరమే శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్ మొల్లి హేమలత ఈరోజు జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుకు నూతన కమిషనర్ కేతన్ గార్గ్ కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా వార్డ్ లో ఎప్పటినుండో పరిష్కారానికి నోచుకోనీ రాజీవ్ గృహకల్ప, %జీఅఅబతీఎ% కాలనీలలో యూజిడి సమస్య కు సత్వరం శాశ్వత పరిష్కారం చూపాలని,బొట్టవానిపాలెం నగరంపాలెం చెరువులును ఆధునీకరించాలని, శివశక్తి నగర్ నుండి మారికవలస 100 అడుగుల రోడ్డును కలుపుతూ బిటి రోడ్డు వేయాలని,వార్డు లో గల పార్కులు ఆక్రమణ గురికాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని,కొండవాలు ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు మరియు మెట్ల మార్గాలు నిర్మించాలని,మారికవలస నుండి ఓజోన్ వ్యాలీ కాలనీ కు వెళ్ళే ప్రధాన రహదారి లో కల్వర్టు నిర్మించాలని, మరమ్మత్తులకు గురైన రోడ్లు,కాలువలను పునర్నిర్మించాలని, అంబేద్కర్ కాలనీ, పరదేశి పాలెం, శివశక్తి నగర్ తదితర ప్రాంతాల్లో సామాజిక భవనాలు నిర్మించాలని, కొండవల ప్రాంతాల్లో రక్షణ గోడలు నిర్మించాలని తదితరుల సమస్యలను మేయర్, కమిషనర్లకు వివరించి వినతిపత్రం అందజేశారు. మేయర్,కమిషనర్ లు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారాలు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ హేమలత తెలియజేశారు.

## వాడిగా వేడిగా పంచాయితీ సమావేశం..

- పారిశుధ్యం, త్రాగునీరు నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం
- గత సమావేశపు అజెండా అమలు నిర్లక్ష్యం.
- పన్ను బకాయిదారుల పట్ల సిబ్బంది ఔదార్యం.
- వార్డు మెంబర్లు ధ్వజం.
- పన్నులు వసూలు వేగవంతం చేస్తాం: ఈవో
- సమావేశం వాయిదా...



**నరసన్నపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యవర్గ సమావేశం సర్పంచ్ బూరల్లి శంకర్ అధ్యక్షతన మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు పంచాయతీలోని పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, పన్నుల వసూలు, గ్రామపంచాయతీకు రావలసిన పన్ను బకాయిలు మొదల అంశాలపై పలు ప్రశ్నలను లేవనెత్తారు. అధికారులు సరైన సమాధానం చెప్పనందుకు నిరసనగా వాక్ అవుట్ చేశారు. గత సమావేశాల నిర్ణయాలను అమలు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ సమావేశం నాటికి పన్నుల బకాయిలను వసూలు చేస్తామని ఈవో హామీ ఇచ్చారు. సమావేశంలో భాగంగా మొదటి విషయంలో గత సమావేశపు చర్యలు గురించి చర్చ ప్రారంభంచగా : గత సమావేశంలో(5-3-2025) సభ్యులు ప్రశ్నించిన ప్రశ్నలు(1) 5 లక్షలు పైబడి బకాయిలు యున్న బకాయిదారుల పై చర్యలు తీసుకోవాలని సభ్యుల కోరిన ఎంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. (2)డైలీ మార్కెట్ , చేపల మార్కెట్, వారపు సంత వేలంపాటదారులునుండి ముందస్తు చెక్కులు తీసుకోకుండా కాలయాపన చేయడం పై ప్రశ్నలు సంధించారు (3)ప్రభుత్వ స్థలం లలో అక్రమంగా షాపులు నిర్మించుకొని వ్యాపారాలు నిర్వహించుకుంటూ పంచాయతీకి గత కొన్ని సంవత్సరాలుగా అక్రమణ పన్నులు చెల్లించని దుకాణదారులు పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడము పైన సభ్యులు ప్రశ్నలు అడిగారు. మేజర్ పంచాయితీ పరిధిలో త్రాగునీటి సమస్యపై వార్డు సభ్యులు ప్రశ్నిస్తూ, త్రాగునీటి సిబ్బంది నిర్వహణ లోపం వల్ల పలుమార్లు సరఫరాకు ఆటంకం కలుగుతుందని ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేకపోతున్నారో వివరించాలని సభ్యులు ప్రశ్నించారు. మేజర్ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు ఏ ప్రాతిపదిక పంపిస్తున్నారు వివరించాలని సభ్యులు అడిగారు. శానిటేషన్ సిబ్బంది ని ఇతర ప్రాంతంలకు పంపడము వలన పట్టణము లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించలేకపోవడంపై సభ్యుల ధ్వజమెత్తారు. అధికారులు, పంచాయతీ సిబ్బంది నుండి సరైన సమాధానం రాకపోవడంతో సభ్యులు వాకౌట్ చేశారు. శనివారం మళ్లీ సమావేశమై తీర్మానాలు చేసేందుకు నిర్ణయించారు. దీంతో సమావేశం అర్ధాంతరంగా వాయిదా పడింది.

## ట్రిపుల్ ఐటి విద్యార్థులకు అభినందన




**కొత్తూరు, జూన్ 24, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ట్రిపుల్ ఐటి కి ఎంపికైన ఐదుగురు విద్యార్థులను పాఠశాల హెచ్ యం డి లక్ష్మీ నరసింహం , మరియు ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని అభినందించారు. ఉపాధ్యాయుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఉన్నత శిఖరాలని అందుకోవాలని ఆకాంక్షించారు. మండలంలో మెట్టూరు హైస్కుల్ కు మంచి పేరు తీసుకొని వచ్చారని భవిష్యత్ లో ఇదేవిధంగా కొనసాగాలని కోరారు. ట్రిపుల్ ఐటి లో ఉన్నత శిఖరాలని అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు..




**జలుమూరు, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీముఖలింగేశ్వర స్వామి హుండేని లెక్కించగారూ " 3,32,883/ ఆదాయము వచ్చినట్లు ఆలయ ఈవో మంగళవారం ప్రభాకర్ రావు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, పోలీసు వారి సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా సంఘం కొమనాపల్లి వారి సహకారంతో నిర్వహించారు. ఆమదాలవలస ఆలయ ఈవో టి రవి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం తేదీ03/03/2025 నుండి24/06/2025 మధ్యకాలములో112 రోజులకు గాను స్వామివారి హుండీలో భక్తులు కానుకల రూపంలో సమర్పించుకున్నట్లు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన..



**జలుమూరు, జూన్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని సంతల బయలు గ్రామములో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం అవగాహన సదస్సును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జలుమూరు వైద్యాధికారి జి సుజాత ఆదేశాల మేరకు స్టాప్ డయేరియా క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. భోజనం ముందు మలవిసర్జన తరువాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని,కాచి చల్లార్చిన నీటిని త్రాగమని, వేడివేడి పదార్థములు భుజించమని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని బావుల్లో క్లోరినేషన్ చేయడము జరిపారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతను పాటించమని, వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఇందులో భాగముగా వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మావతి, హెచ్ వి లలితాంబ, హెచ్ ఎస్ చిన్నరాజులు, హెల్త్ అసిస్టెంట్ జె చిన్నారావు, ఎం ఎల్ హెచ్ పి రూప, ఏఎన్ఎం గంగామణి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రంగురాళ్లు తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటాం



**నర్సీపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం కరక గ్రామంలో రంగురాళ్ల తవ్వకాలుపై రూరల్ సిఐ శ్రీమతి రేవతమ్మ గొలుగొండ ఎస్సై రామారావు మరియు ఫారెస్ట్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు రంగురాళ్ల తవ్వకాలకు సంబంధించిన నిబంధనలపై, నిషేధిత అటవీ ప్రాంతాల్లో తవ్వకాలు చేయడాన్ని చట్ట విరుద్ధ చర్యగా గుర్తించబడిన విషయంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అటవీ శాఖ అధికారులు ఈ సందర్భంగా తెలియజేసిన ప్రకారం, ఎవరికైనా నిషేధిత అటవీ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి, రంగురాళ్ల తవ్వక కార్యకలాపాలలో నేరుగా లేదా పరోక్షంగా సహాయం చేసినట్లు కనుగొనబడినట్లయితే, వారిపై భారత అటవీ చట్టం ఫారెస్ట్ యాక్ట్ మరియు సంబంధిత భారతీయ న్యాయసంహిత (ఐపిసి) సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి అని తెలిపారు .ఇటువంటి అక్రమ చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి సహకరించాలని, అటవీ సంపదను సంరక్షించడంలో భాగస్వాములవ్వాలని కోరారు.

## శ్రీముఖలింగం మహాక్షేత్రంలో నిత్యాన్నదాన పథకం లేదు



**జలుమూరు, జూన్ 24, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగం మహాక్షేత్రంలో నిత్యాన్నదాన పథకం లేదని, ఈ విషయాన్ని భక్తులందరూ గమనించాలని, ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన నాయుడు రాజశేఖర్ మంగళవారం అన్నారు. శ్రీకాకుళం స్థానిక ఎన్జీవో హోమ్ లో మంగళవారం జరిగిన పత్రికా సమావేశంలో అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ మాట్లాడుతూ శ్రీముఖలింగం దేవాలయంలో భక్తులకు నిత్యాన్నదానం తప్పితే, ఇతర సేవలు, వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, భక్తులు గమనించి నిత్యాన్నదానం పేరుతో ఎటువంటి విరాళాలు, ఆలయ ఈఓ, ఇతర కమిటీ సబ్యులకు గాని విరాళాలు అందించి మోసపోకూడదన్నారు. గత మూడేళ్ళుగా అన్నదానం పేరిట వసూళ్లు చేస్తున్నారని, ఆలయ ఈవోకు ఇదివరకు ఎన్నో సార్లు వివరించానని, ఇప్పటికీ ఆయన అండదండలతోనే కోట్లలో విరాళాలు అందుతున్నాయన్నారు. ఈ తతంగమంతా స్వామీ వారి పవిత్రతకు, భక్తుల మనోభావాలకు ఆటంకాలు కలిగించటమేనని, ఇప్పటికే నిత్యాన్నదానం పేరుతో కోట్లు వసూలు చేసి, అన్నవితరణలు మాత్రం చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా భక్తులు గమనించి అన్నప్రాసాదా వితరణ పేరుతో విరాళాలు అందించవద్దని, స్వయంగా భక్తులు ఆలయానికి ఏదో ఒక రూపంలో ఆలయ ప్రాంగణంలో మాత్రమే సేవలందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆఫ్ లైన్ టికెట్స్ అమ్మకం సరికాదని, ఇప్పటికైనా ఆన్లైన్ టిక్కెట్లను జారీ చేసి ఆలయ ప్రతిష్టతను ఇనుమడింపజేయాలన్నారు.

## ముగిసిన గిరిజన గ్రామాలలో గ్రామ సభలు



**మెలియాపుట్టి, జూన్ 24, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి గిరిజన గ్రామాలలో సమస్యలను తెలుసుకునేందుకే గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్.పి. పండా అన్నారు. మంగళవారం మెలియాపుట్టి మండలంలోని బందపల్లి గ్రామ పంచాయతీల్లో జన్ జాతీయ గౌరవ్ వర్స్ వేడుకల్లో భాగంగా గ్రామసభలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజనులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు గ్రామసభల ద్వారా వివరాలు సేకరించడం జరుగుతోందన్నారు. ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు తయారుచేయడం జరుగుతోందన్నారు.పీఎం జన్మన్ ఇతర కార్యక్రమాలలో భాగముగా గిరిజన గ్రామాలలో నెలకొన్న వ్యక్తిగత సామాజిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలు తీసుకోవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు.నేటితో గిరిజన గ్రామాలలో అభివృద్ధి ప్రణాళికలపై నిర్వహించిన సమావేశాలు ముగిశాయి అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, జీ.ఎండయ్య, మాజీ మండల ఉపాధ్యక్షులు బి దినకర్ , ప్రజా ప్రతినిధులు,డిప్యూటీ తాసిల్దార్ .రాము, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో. టి రవి, ఏవో. ఎస్ దాన కర్ణుడు, హౌసింగ్ ఏఈ. గణేష్ ,వెలుగు ఏపీఎం .త్రినాధమ్మ, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## మాడుగుల నియోజకవర్గ అధ్యక్షులుగా రాజా బాబు కార్యదర్శిగా, వి రామారావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



**వి మాడుగుల, జూన్ 24, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజవర్గం లొ మంగళవారం మాడుగుల తులసి కళ్యాణమండపం లో జాతీయ కార్యదర్శి గంట్ల శీను బాబు సమక్షంలో మాడుగుల నియోజకవర్గానికి అధ్యక్షులుగా మారిశెట్టి రాజాబాబు కార్యదర్శిగా వేగి రామారావు మరి కొంతమంది కమిటీ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టు సంఘ కార్యదర్శి గంట్ల శీను బాబు ఏ పీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఏ ఖాదర్ ఏపీ బీ జే ఏ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎస్ కే భాష విశాఖ సిటీ ప్రదేశానికి కార్యదర్శి జి శ్రీనివాసరావు ఏపీ బీ జే ఏ విశాఖ సిటీ అధ్యక్షులు ఈరోజు కార్యదర్శి కె మాధవ్ తదితరులు పాల్గొన్నారు

## మండల రేషన్ డీలర్ల సంఘంకు నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు ఎన్నిక



**అచ్యుతాపురం, జూన్ 24, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం రేషన్ డీలర్లు సంఘం కు నూతన కమిటీ మరియు కార్యవర్గ సభ్యులు ను డీలర్లు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు.రాజాన శంకర్రావు ఉపాధ్యక్షులు... బొద్దపు సుధాకర్ సెక్రెటరీ. నాయుడు. జాయింట్ సెక్రెటరీ.. సత్యవతి ట్రెజరీ.. సంజీవరావు.. కార్యవర్గ సభ్యులు చాపల చిరంజీవి ఆదారి త్రినాథ్ గారు3. గుడాల లక్ష్మి గ ఆర్ రమాదేవి ఎల్ వి ఆర్ నాయుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో నలుగురికి తల్లికి వందనం



**దేవరాపల్లి, జులై 24, మేజర్‌న్యూస్:** మండలంలోని గరిసింగి గ్రామ పంచాయతీలో వంతల గణేష్ కి చెందిన నలుగురు పిల్లలకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం వర్తించిందని మాజీ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శారకాన సూర్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వివిధ తరగతులను అభ్యసిస్తున్న ఆ నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద 52వేల రూపాయలు అకౌంట్ లో జమ అయ్యాయని వంతల గణేష్ ఈ సందర్భంగా తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలల ప్రారంభం నుంచే ఈ పథకం అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, విద్యా శాఖ మంత్రి లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిక అందించాం

### గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అండగా ఉంటాం సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల



**మాడుగుల, జూన్ 24, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులు సమస్యలను ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు అన్నారు.. మంగళవారం మాడుగుల లో నిర్వహించిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మాడుగుల యూనిట్ సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అలాగే మరో పదకొండు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేయడం జరిగింద న్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లకు పెండింగ్ సమస్యలు నివేదించామన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని వారిని కోరామన్నారు అలాగే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు కూడా మెరుగైన సదుపాయాలు కల్పించాలని, అలాగే రైలు, బస్సు ప్రయాణాల్లో వారికి రాయితీ సదుపాయం కల్పించాలని కోరుతున్నామన్నారు. త్వరలోనే రాష్ట్ర మహాసభలు నిర్వహించి అందులో జర్నలిస్టులకు సంబంధించిన కీలక సమస్యలపై చర్చించి వాటిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.. జర్నలిస్టులంతా ఐక్యంగా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాడుగుల ఎంపిపి తాళ్లపరెడ్డి వెంకట రాజారాం మాజీ ఎంపీపీ మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు శ్రీనాథ్ శ్రీనివాసరావు మాజీ ఉపసర్పంచ్ దంగేటి సూర్యారావు మాజీ సర్పంచ్ ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఏ ఖాదర్ ఏపీ బీజేఏ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎస్కే బాషా విశాఖ సిటీ ఫెడరేషన్ కార్యదర్శి జి శ్రీనివాసరావు సిటీ అధ్యక్షులు ఈరోజు కార్యదర్శి తదితరులు ఈ నూతన కార్యవర్గ ఎన్నికల పాల్గొన్నారు.

## అడవి పంది దాడిలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం



**నర్సీపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** నాతవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన నీలి నాగేశ్వరరావు 2024 నవంబర్ 26వ తేదీన గ్రామంలోని తన పొలానికి వెళ్లిన సమయంలో అడవి పంది దాడికి గురై దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటనపై స్పందించిన అటవీ శాఖ అధికారులు వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం నాడు నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఈ నష్టపరిహారాన్ని నాగేశ్వరరావు కుమారులు వీర సత్యనారాయణ, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్ లకు అందజేశారు. మొత్తం సహాయాన్ని 50 శాతం ఫిక్సడ్ డిపాజిట్, మిగిలిన 50 శాతం నగదు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ ఎం. శామ్యూల్, ఎఫ్.ఆర్.ఓ పి. లక్ష్మీనరసు, గ్రామ టిడిపి నాయకులు, తాండవ నీటి సంఘం-2 ప్రెసిడెంట్ ఉలబాల బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముషిడిపల్లిలో వైభవంగా చింతాలమ్మ పండగ



**దేవరాపల్లి, జులై 24, మేజర్‌న్యూస్:** మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో మంగళవారం చింతాలమ్మ అమ్మవారికి పసుపు కుంకుమ జాతర వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించేందుకు మేళతాళాల నడుమ అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి, మొక్కులను చెల్లించుకున్నారు. ఈ అమ్మవారిని పూజించటం వలన, పాడి సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధించి, సకల శుభాలు కలుగుతాయి అన్న ఈ పల్లె వాసుల ప్రగాఢ విశ్వాసం. ఈ వేడుకల్లో మహిళల కోలాటం అందరినీ ఆకర్షించింది.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఐఐఐ టీలో సీట్లు

**అచ్యుతాపురం, జూన్ 24, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నందు 2024-2025 సంవత్సరంలో 10వ తరగతి పాఠశాల మొత్తానికి ప్రథమ శ్రేణిలో నిలిచి అత్యున్నత మార్కులు సాధించిన ఎస్ చాందిని,బి రామ్ చరణ్ విద్యార్థులు 23వ తేదీ ప్రకటించినటువంటి ఐఐఐటీ ఒంగోలు నందు సీటు వచ్చిన సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం పద్మావతి ఉపాధ్యాయులు, ఎస్ చాందిని బి రామ్ చరణ్ లను అభినందిస్తున్నారు

## రెండు ప్రైవేటు కళాశాలల్లో రూ. 5.5 లక్షల చోరీ

### సంఘటనపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు నర్సీపట్నంలో పెరుగు పోతున్న దొంగతనాలు




**నర్సీపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం జూన్ 24 మేజర్ న్యూస్: నర్సీపట్నంలో దొంగతనాలు జోరు రోజురోజుకు పెరిగిపోతుంది. పోలీసులు పటిష్టమైన చర్యలు చేపడుతున్నప్పటికీ దొంగలు చాకచక్యంగా వ్యవహరించి దొంగతనాలు చేస్తున్నారు. పోలీసులు డ్రోన్ కెమెరాలు ఉపయోగిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాల పాల్పడుతున్న వారిపై దృష్టి పెట్టినప్పటికీ నర్సీపట్నం రామారావుపేట లోని రెండు ప్రైవేటు కళాశాలలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని దొంగలు రూ. 5.5 లక్షలు చోరీకి పాల్పడ్డారు. స్థానిక ఎమ్మెల్యేస్ డిగ్రీ కళాశాలలో రూ. 4 లక్షలు, ప్రగతి జూనియర్ కళాశాలలో 1.5 లక్షలు చోరీకి పాల్పడ్డారు. తలుపుల తాళాలు, బీరువాలు బద్దలు కొట్టి ఈ చోరీకి పాల్పడ్డారు. ఉదయం కళాశాలకు వచ్చిన సిబ్బంది పరిస్థితిని చూసి కళాశాలల యాజమాన్యాలకు సమాచారం అందించారు. కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ జి గోవిందరావు ఆధ్వర్యంలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, పట్టణ ఎస్సై జె రమేష్, ఇతర సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు కూడా ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. చుట్టుపక్కల ఉన్న సీ సీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు చురుకుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా బాధితుడు కుసుమ హరినాథ్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ, మా సిబ్బంది ఉదయం వచ్చి చూసేసరికి తాళాలు బద్దలు కొట్టి ఉన్నాయని మాకు సమాచారం అందించగా, మేము పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు వచ్చిన తర్వాత వారి సమక్షంలో పరిశీలించగా, బీరువాలో ఉంచిన రూ. 4 లక్షలు చోరీకి గురైనట్లు గుర్తించామన్నారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారని సాధ్యమైనంత తొందరగా దొంగలను పట్టుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొల్లకోట నీలకంఠం మృతికి సంతాపం తెలిపిన దువ్వాడ శ్రీధర్



**పలాస, జూన్ 24, మేజర్‌న్యూస్:** పలాస మాజీ సర్పంచ్,ప్రముఖ ఆద్యాత్మిక వేత్త కొల్లకోట నీలకంఠం ఆదివారం రాత్రి కన్నుమూశారు.ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే సోమవారం పలాస లో గల వారి కుటుంబ సభ్యులను ప్రముఖ న్యాయవాది, శివాజీ నగర్ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా) పరామర్శించారు.దివంగత కొల్లకోట నీలకంఠం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేస్తూ.. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దువ్వాడ శ్రీధర్ మాట్లాడుతూ.. నాడు దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర హయాంలో పలాస సర్పంచ్ గా నీలకంఠం విశిష్ట సేవలు అందించడమే కాక , పలాస ఎల్లమ్మ జాతర నిర్వహణను చేపట్టి కొన్ని దశాబ్దాలుగా రాజకీయాలకు అతీతంగా అందర్నీ సమన్వయం చేసుకొని పలాస అభివృద్ధికి నీలకంఠం అందించిన సేవలు ప్రజలు మరువలేరన్నారు. ఒక సర్పంచ్ గా.. ఒక పెద్ద మనిషిగా వ్యవహరించిన నీలకంఠం నిస్వార్ధ నాయకుడిగా ప్రజలకు సేవలు అందించి,అవినీతి ఎరుగని నీలకంఠం తన సంతానానికి నైతిక విలువలతో పాటు,నీతి,నిజాయితీ,ప్రేమ, అనురాగం,ఆప్యాయత,అభిమానం తోపాటు సేవా భావం నేర్పడం వల్ల పలాసలో కొల్లకోట కుటుంబానికి ఎంతో గౌరవం ఉందని శ్రీధర్ పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గురుటి సూర్యనారాయణ,పలాస మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిని బదిలీ చేయవద్దంటూ నిరసన



**ఆమదాలవలస, జూన్ 24, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలంలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు మూడేళ్లు విధులు నిర్వహించి విద్యార్థుల మనుషుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న సంఘటన చోటుచేసుకుంది. అప్పటివరకు కేవలం పది నుండి 15 మంది విద్యార్థులు ఉన్న ఆ పాఠశాల కాంట్రాక్ట్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరిన వ్యక్తి ప్రస్తుతం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కంటే అత్యధిక విద్యార్థుల సంఖ్య కలిగిన పాఠశాలగా గుర్తింపు తీసుకొచ్చారు. ఈ ఉపాధ్యాయుడు వచ్చిన తర్వాత పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో ఉన్న తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మార్చారంటే ఆ ఉపాధ్యాయుడి విధి నిర్వహణ నిబద్ధత అర్థం అవుతుంది. వివరాల్లోకి వెళితే.. సరుబుజ్జిలి గ్రామపంచాయతీ నందికొండ ప్రాథమిక పాఠశాలలో బి. శ్రీనివాస్ రావు అనే ఎంటిఎస్ ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తుండగా జిల్లా విద్యాశాఖ ఈయనను సంతబొమ్మాలి మండలం బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ చేయడం జరిగింది. నందికొండ పాఠశాలలో విధులు నిర్వహించిన శ్రీనివాసరావు విధి నిర్వహణకు ఆకర్షితులైన నందికొండ గ్రామస్తులు ఆయనపై ప్రత్యేక నమ్మకాన్ని పెట్టు కోవటంతో ఈ ఏడాది 46 మంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నారు. ప్రస్తుతం ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్న ఈ పాఠశాల నుండి ఇటీవల ఒక పేద విద్యార్థి జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపిక కాపడడం జరిగింది. దీంతో నందికొండ పాఠశాలపై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉపాధ్యాయడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంచి విద్యావకాశాలు కలుగుతాయని కొంత ఆనంద పడుతున్న సమయంలో తల్లిదండ్రుల ఆశలపై ఆయన బదిలీతో నిరాశ కలిగింది. దీనితో మంగళవారం స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి చాందిని వెంకట సూర్య, విద్యా కమిటీ చైర్మన్ మండసుదర్శన రావు, టిడిపి నాయకుడు దవల సింహాచలం ఆధ్వర్యంలో పిల్లలు తల్లిదండ్రులతో కలిసి సంతబొమ్మాలి బదిలీ చేసిన శ్రీనివాసరావును తిరిగి నందికొండ పాఠశాలకు కేటాయించాలని కోరుతూ ర్యాలీగా విద్యాశాఖ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. మండల విద్యాశాఖ కార్యాలయం ముందు నిరసన తెలుపుతూ సదరు ఉపాధ్యాయుని తిరిగి నందికొండ పాఠశాలకు కేటాయించకపోతే తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించడానికి సిద్ధమవుతామని విద్యాశాఖ అధికారులకు హెచ్చరిస్తూ వినతి పత్రం అందించడం జరిగింది.

# ఎంఎస్ఎంఈ లకు ఈనెల 26న వర్క్‌షాప్

### జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీధర్



**శ్రీకాకుళం, జూన్ 24, మేజర్‌న్యూస్:** యువతకు స్వయం ఉపాధి అవకాశాలను పరిచయం చేసేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జూన్ 26న ఉదయం 10.30 గంటలకు నరసన్నపేటలోని శ్రీ రామ సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలోని ఫంక్షన్ హాలులో అవగాహన సదస్సు నిర్వహించ నున్నారు. డీఐసీ, ఏపీఎస్ఎఫ్‌సీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ వర్క్‌షాప్‌లో పారిశ్రామిక ప్రోత్సాహకాలు, వివిధ పాలసీలు, ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ వివరాలు అందించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ప్రారంభించాలనుకునే ఔత్సాహికులకు ఈ వర్క్‌షాప్ ఉపయుక్తంగా ఉంటుందని, కార్యక్రమంలో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరైన వారు ఉచితంగా రిజిస్ట్రేషన్ పొందవచ్చని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలని శ్రీధర్ కోరారు.

# మాజీ సీఎం జగన్ మానవత్వం విలువలు తెలుసుకోవాలి

### సూచించిన జనసేన పార్టీ నాయకులు




**అనకాపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానవత్వ విలువలు తెలుసుకుని ప్రవర్తించాలని అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సూచించారు .ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో ఆ పార్టీ మండల నాయకులు చదరం నాగేశ్వరావు, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి, మంగా ఈశ్వర్ మాట్లాడుతూ రాజకీయాలంటే ప్రజల కోసం పని చేస్తూ ఆదర్శంగా ఉండాలి, ప్రజలకు అండగా ఉండాలి, వారి జీవితాలకు భరోసా, భద్రతను ఇవ్వాలి, ప్రజాజీవితంలో ఉన్న వ్యక్తులు మరింత బాధ్యతగా ఉండాలి, మనం ఏమి మాట్లాడిన. ఏమి చేసిన మనల్ని అభిమానించే వాళ్ళు వాటిని అనుసరిస్తారు అనే స్పృహ ఉండాలి కానీ దురదృష్టం ఏంటి అంటే మన మాజీ ముఖ్యమంత్రిగా పని చేసి, ఒక పార్టీని నడుపుతున్న వై. ఎస్ జగన్ తీరు దారుణంగా ఉంటుంది, కనీసం మానవత్వం లేకుండా, ప్రజల ప్రాణాలు కంటే తన రాజకీయ లబ్ధికే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు అని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం హింసకు దిగడమే కాదు,ప్రజల ప్రాణాలు, కార్యకర్తల ప్రాణాలు సైతం పోతున్న ఆయన వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని అన్నారు. అయన పర్యటనలు అవసరమైన బందోబస్తూ కూడా ఏర్పాటు చేసారు, అయితే ప్రతి అంశాన్ని ప్రతి పర్యటనను రాజకీయంగా వాడుకోవాలని ఉద్దేశంతో జగన్ మోహన్ రెడ్డి కుట్ర వ్యూహాలను అమలు చేస్తున్నాడు అని అన్నారు. సింగయ్య అనే వ్యక్తి కారు కింద పడినా పట్టించుకోలేదు సరి కదా.. స్వయంగా వాహనాంపై ఉండి ఘటన తెలిసి కూడా జగన్ కారు దిగి స్పందించలేదు, ప్రమాదంలో కార్యకర్త చనిపోయాడని తెలిసి కనీసం మానవత్వం చూపలేదు, కనీసం కనికరం చూపించకుండా ముళ్ల పొదలులోకి లాగి పడేసారు అని అన్నారు.కనీసం మానవత్వం లేకుండా ప్రవర్తించారు అని అన్నారు,టీడీపీ – మరియు కూటమి నాయకులను ఉద్దేశించి సినిమా డైలాగులను అనుసరిస్తూ రప్పా రప్పా నరుకుతాము అని అనడం చాలా సిగ్గు పడాల్సిన విషయం అని అన్నారు . ఈ కార్యక్రమం లో పీలా నాగశ్రీనూ,కర్రీ సత్యనారాయణ, విల్లూరి హరికృష్ణ,అప్పికొండ గణేష్,గగుపం జగదీష్, బంటు రవి, దుర్గ ప్రసాద్, బర్నికానా రాము, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయకు ధీరజ్ ఎంపిక




**ఆమదాలవలస, జూన్ 24, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం రొట్టవలసలో ఉన్న కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన చాపర ధీరజ్ జవహర్ నవోదయ కు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ బెవర హరి నారాయణ మంగళవారం తెలిపారు. నవోదయ ఆరవ తరగతి ప్రవేశానికి సెకండ్ లిస్ట్ ఫలితాలలో ధీరజ్ 2025-26 సంవత్సరానికి ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ఐటిఐ లో మిగుల సీట్ల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపాల్ పైలా.జవహర్

**పలాస, జూన్ 24, మేజర్‌న్యూస్:** డాక్టర్ వి కణితీస్ ప్రభుత్వ ఐటిఐ లో మిగుల సీట్ల భక్తికి రెండవ విడుత ధరకాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పైల.జవహర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు 15.07. 2025 లోగా ఆన్లైన్ లో iti.ap.gov.in లో ధరకాస్తు చేసుకోవాలన్నారు. ధరకాస్తు దారులు 17.07.2015 6 38 వరకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరుగును.ఆ తదుపరి 22.07.2015 న కౌన్సిలింగ్ జరుగుతుందని అన్నారు.మరిన్ని వివరాలకు ఐటిఐ కు సంప్రదించాలని కోరారు. కౌన్సిలింగ్ కు వచ్చే వారు అన్ని ఒరిజనల్ సర్టిఫికేట్స్ తో తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# క్రీడామంత్రికి ఎమ్మెల్యే బగ్గు వినతి



**నరసన్నపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మంగళవారం సచివాలయంలో క్రీడాశాఖ మంత్రి శ్రీమండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నరసన్నపేట పట్టణంలోని గత టిడిపి ప్రభుత్వంలో మంజూరైన ఇండోర్ స్టేడియం పనులు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. స్థానిక క్రీడాకారుల కోరిక మేరకు అప్పటి టిడిపి ప్రభుత్వం నరసన్నపేట పట్టణంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు నిధులు కేటాయించి స్టేడియం నిర్మాణ పనులు 90 శాతం పూర్తి చేసిందని, అనంతరము అధికారం చేపట్టిన వైకాపా నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం వల్ల స్టేడియం అలాగే ఆగిపోయిందని, కొద్దిపాటి నిధులతో స్టేడియం నిర్మాణ పనులు పూర్తవుతాయని అందుకు సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందించారు.

# డిజైన్ లీడర్స్ కోసం నిట్టే ట్రస్ట్

## ఎన్ఎస్ఎఫ్టీఐడీ విభిన్న తరహా కోర్సులు




**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం – నిట్టే ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న ప్రతిష్టాత్మక సంస్థ నిట్టే స్కూల్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ అండ్ ఇంటీరియర్ డిజైన్ (ఎన్ఎస్ఎఫ్టీఐడీ) భవిష్యత్తు డిజైనర్స్ కోసం ప్రత్యేకమైన కోర్సులు అందిస్తున్నట్టు చెప్పారు. ఇది ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడిన కళాశాల అని ప్రముఖ న్యాయశాస్త్ర నిపుణుడు జస్టిస్ కె ఎస్ హెగ్డే విజన్ కు ప్రతిరూపంగా ఏర్పాటు చేయబడిన సంస్థ అన్నారు. 3 క్యాంపస్‌లు, 44 సంస్థలు, 160కి పైగా కార్యక్రమాలు, 27000 మందికి పైగా విద్యార్థులు, 5500 మందికి పైగా అధ్యాపకులు కలిగి నాలుగు దశాబ్దాలుగా నిట్టే ఎడ్యుకేషన్ ట్రస్ట్ విజయవంతంగా నడపబడుతుందన్నారు. నిట్టే విశ్వవిద్యాలయం నాక్ నుండి ఏ ప్లస్ గ్రేడ్ కలిగి, ఎన్ఐఆర్ఎఫ్ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2024లో 66వ స్థానంలో ఉందని, అంతర్జాతీయంగా క్యూ ఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ఆసియా 2025లో టాప్ 600లో, ది ఇంపాక్ట్ ర్యాంకింగ్స్ 2024లో టాప్ 400లో మరియు ది వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2025లో 1501 ప్లస్ లో ఉందన్నారు. బెంగళూరులోని నిట్టే స్కూల్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ %డ% ఇంటీరియర్ డిజైన్ (ఎన్ ఎస్ ఎఫ్ టీ ఐ డి) ని 2016లో స్థాపించారని, ఆ తర్వాతి కాలంలో సృజనాత్మక విద్యలో అత్యుత్తమ కేంద్రంగా త్వరగా ఈ సంస్థ ఆవిర్భవించిందన్నారు. ఫ్యాషన్ మరియు ఇంటీరియర్ డిజైన్‌లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డిప్లొమా ప్రోగ్రామ్‌లను అందిస్తోందన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో, విద్యార్థులు ఫ్యాషన్ డిజైన్ లేదా ఇంటీరియర్ డిజైన్‌లో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ (బీడీఈఎస్) డిగ్రీని పొందవచ్చు. క్రియేటివ్ ఇండస్ట్రీలకు తగ్గట్లుగా అధునాతన సామర్థ్యాలతో వారిని సన్నద్ధం చేయవచ్చు. పోస్ట్ గ్రాడ్యుయేట్ అధ్యయనాలలో ఫ్యాషన్ డిజైన్ లేదా ఇంటీరియర్ డిజైన్‌లో మాస్టర్ ఆఫ్ డిజైన్ (ఎండి ఇ ఎస్) ఉంటుందని చెప్పారు.

## బార్బిక్యూ నేషన్ 'కుక్కడ్ కార్నివాల్' ప్రారంభం

**విశాఖపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** దేశంలో ప్రముఖ బఫే డైనింగ్ చైన్ బార్బిక్యూ నేషన్ 'కుక్కడ్ కార్నివాల్' ను ప్రారంభించింది. ఈ చికెన్ ఫుడ్ ఫెస్టివల్ జూలై 10వ తేదీ వరకు జరగనుంది. ఈ ఫెస్టివల్‌లో ప్రత్యేకంగా చికెన్ వంటకాలు నోరూరించనున్నాయి. బార్బిక్యూ నేషన్ ఏపీ ఆపరేషనల్ హెడ్ నరేష్ నాయుడు ముత్తులూరు మాట్లాడుతూ రుచికరమైన బఫే వంటకాలకు బార్బిక్యూ నేషన్ ఎంతో ప్రసిద్ధి చెందినదన్నారు. ఈ ఫెస్టివల్ ద్వారా వినియోగదారులకు విభిన్నమైన వంటకాలతో చికెన్ విందును అందించనున్నామని చెప్పారు. నాన్ వెజ్ ప్రియుల కోసం ఈ మేళా ప్రారంభించామన్నారు. చికెన్ మరగ్ సూప్ తో సహా రుచికరమైన స్టార్టర్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. భునా రసీలా కుక్కడ్, చికెన్ కీమా సమోసా, చికెన్ కీమా పావ్, హరే మసాలా తవా చికెన్, స్టఫ్డ్ చికెన్ చీజ్ టిక్కీ, క్రిస్పీ చికెన్ స్ట్రిప్స్, చిల్లీ స్వీట్ చికెన్ విడ్గ్స్ కలవన్నారు.

## ఆసుపత్రి జనరల్ మెడిసిన్‌గా డాక్టర్ సంతోష్ నియామకం



**చింతపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఏరియా ఆసుపత్రి లో జనరల్ మెడిసిన్ పోస్ట్ ను ఆ శాఖ ఉన్నతాధికా రులు భర్తీ చేశారు. ఈ మేరకు స్థానిక ఆసుపత్రి లో జనరల్ మెడిసిన్ గా డాక్టర్ కే. సంతోష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభు త్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా అనకాపల్లి జిల్లా వి. మాడుగుల సి. హెచ్.సి నుంచి అల్లూరి జిల్లా చింతపల్లి ఏరియా ఆసుపత్రి కి ఆ శాఖ ఉన్నతాధి కారులు బదలీ చేశారు. దీంతో ఆయన చింతపల్లి ఏరియా ఆసుపత్రి జనరల్ మెడిసిన్ వైద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు చింతపల్లి ఆసుపత్రిలో నూతనంగా విధుల్లో చేరుతున్న డాక్టర్ సంతోష్ ద్వారా మన్య ప్రాంత వాసు లకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఈ ప్రాంతీ యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను అకస్మికగా తనిఖీలు నిర్వహించిన పిడి సూర్యలక్ష్మి





**నర్సీపట్నం, జూన్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అంగన్వాడి జిల్లా సహాయకులు సూర్య లక్ష్మి నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.. ముందుగా ఆమె కార్యాలయానికి చేరుకొని సిబ్బందిని అంగన్వాడీ కేంద్రాలు లో సరఫరా జరుగుతున్న సరుకులు పైన పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అందరూ బాధ్యతగా పనిచేయాలని ఎక్కడ రాజీ పడకుండా ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాలను పిల్లలకు సక్రమంగా అందేటట్లు చూడాలని సిడిపిఓ కు తెలిపారు . తరచుగా అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ నిర్వహించాలని ఆమె తెలిపారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ నర్సీపట్నంలో గుర్రాల రోడ్డు అయ్యన్న కాలనీ బీసీ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రాలను అకాస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార సరుకులను ఆహారాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమణి తో కలిసి పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు




**చింతపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాలను దుర్వినియోగం, అక్రమ రవాణా వంటి కార్య కలాపాలకు యువత దూరంగా ఉండాలని స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. ఈ నెల 26 వ తేదీన జరగనున్న అంతర్జా తీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా, అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రాల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చింతపల్లి లో మంగళవారం స్థానిక ఆటో, జీపు యూనియన్ల నాయకు లు, గ్రామస్తులతో, పాత బస్టాండ్ కూడలిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియో గం, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలకు పాల్పడి, యువత తమ బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని, అదే క్రమంలో వాటి వలన జరిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.. ఈ కార్య క్రమంలో స్థానిక వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు,ఆటో, జీపు యూనియన్ ల నాయకులు అధిక సంఖ్యలో డ్రైవర్ లు, ద్విచక్ర వాహన వినియోగదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమ అనంతరం స్థానిక పాత బస్టాండ్ కూడలి నుంచి చింతపల్లి టీ జంక్షన్ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు..

# మల్లవరం గ్రామంలో మంచినీటి బోరు నిర్మాణం

### చింతపల్లి సర్పంచ్ పుష్పలత




**చింతపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** మల్లవరం గ్రామంలో నిర్మించుతున్న మంచినీటి బోరు ను గ్రామస్తులు సద్వి నియోగం చేసుకోవాలని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం లో భాగం గా మండలం లోని చింతపల్లి పంచాయతీ పరిధిలోని మల్ల వరం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం మంగళవారం. ఈ బోర్ నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మల్లవరం గ్రామంలో ఉన్నటువంటి మంచినీటి సమస్య ను దృష్టి లో ఉంచుకొని, ఆ సమస్య ను పరిష్కరించడం లో భాగంగా ఈ బోర్ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**చింతపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, జూలై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులందరూ సన్నద్ధం కావాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు. బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. మంగళ వారం చింతపల్లి మండలం లోనీ అంగన్వాడి కార్యకర్తలతో కలిసి, సిఐటియు ముద్రించిన లేబర్ కోడ్ల పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా చిన్నయ్య పడాల్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు, కార్మికులకు తీవ్రమైన నష్టం చేకూరు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర, కార్మిక సంఘాలు, రాష్ట్ర ఫెడరేషన్లు సంయుక్తంగా, జులై 9న సమ్మె జరుగుతుందన్న విషయాన్ని గమనించి, ప్రతి ఒక్క కార్మిక, కర్షకుడు ఈ పోరాటంలో పాల్గొని, తమ నిరసన ను తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో. అంగన్వాడి ప్రాజెక్టు సీనియర్ నాయకులు. అక్కమ్మ. ప్రాజెక్టు కార్యదర్శి. రాములమ్మ. సత్య వతి. ప్రసన్న. అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనవరిలో వీడియోతో ట్రాన్స్‌కో ఏఈని బ్లాక్ మెయిల్

### మళ్లీ ఇప్పుడు హల్చల్ చేస్తున్న బంగారం షాపు యజమాని పేరట వీడియో హల్‌చల్



**మక్కువ, జూన్ 24, (మేజర్ న్యూస్):** పార్వతీపురం జిల్లా , మక్కువ మండలంలో సోషల్ మీడియాలో అన్ని గ్రూపుల్లో ఓ వీడియో హల్ చల్ చేస్తుంది. వీడియో సార్వంశం ఏమిటంటే..? ఒక్క మాటలో చెప్పాలంటే.? ప్రస్తుత టిడిపి నాయకుడు , మండలంలో కొయ్యన పేట మాజీ సర్పంచ్ కొయ్యన కాశి నాయుడు మధ్యవర్తిగా వ్యవహరించి అధిక మొత్తంలో డబ్బులు స్వాహా చేశారని మండల కేంద్రమైన మక్కువ సింహాద్రి పద్మావతి భర్త మోహన్ రావు ఆరోపిస్తూ ఇచ్చినట్టు వీడియో సార్వంశం. అయితే మండలంలో అనేక గ్రూపుల్లో హల్చల్ చేస్తున్న కొయ్యాన కాశినాయుడు సంబంధిత వ్యక్తులకు విద్యుత్ కనెక్షన్ ఇప్పిస్తానని చెప్పి వారి నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేశారన్నది ముఖ్య అంశం. అయితే ఈ వీడియో జనవరి 13వ తేదీన సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కి మక్కువ ప్రజాశక్తి విలేకరి నుంచి వెళ్ళడం జరిగింది. అప్పటికే బదిలీపై వెళ్లిన సంబంధిత ట్రాన్స్కో ఏఈ ని బ్లాక్ మెయిల్ చేస్తూ వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ చేసినట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో సదరు వ్యక్తులకి విద్యుత్ కనెక్షన్ నిమిత్తం తీసుకున్న మొత్తాన్ని సదరు ఏ ఈ మధ్యవర్తిగా వ్యవహరించిన కొయ్యాన పేట మాజీ సర్పంచ్ ద్వారా తీసుకున్న నగదను తిరిగి చెల్లించినట్టు సదరు ఏఈ శివశంకర్ ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో జూన్ 24వ తేదీన సదరు వీడియోను రికార్డింగ్ చేసిన పెళ్ళికాని ప్రసాదు మండలంలో అనేక గ్రూపుల్లో రిలీజ్ చేయడంతో మండలంలో చర్చనీయా అంశంగా మారింది. దీనిపై ట్రాన్స్‌కో ఏడిఈ స్పందిస్తూ.. చప్పబుచ్చంపేట రెవిన్యూ గ్రామంలో సింహాద్రి పద్మావతి భర్త మోహన్ రావు కి ఈ ఏడాది మే నెల 30వ తేదీన విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మరో విషయం ఏమిటంటే.? సదరు వ్యక్తులు అక్రమంగా డీ పట్టా భూములను కొనుగోలు చేయడం జరిగిందన్నది తెలుస్తుంది.

## పెదపెంకి విద్యార్థులను పరామర్శించిన టిడిపి నేతలు



**బలిజిపేట/సీతానగరం జూన్ 24 మేజర్ న్యూస్ :** సీతానగరం జూన్ 24 మేజర్ న్యూస్ : వైసీపీ నేతలు నిరసన కార్యక్రమం కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెదపెంకీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను టిడిపి నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాలతో టీడీపీ నేతలు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంగళవారం పరామర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులను అడిగి విద్యార్థులకు అందిస్తున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యం అందించాలని విద్యార్థులకు అవసరమైన సాయం తాము చేస్తామని టిడిపి నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ వైసీపీ నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారని వారి కుట్రలను ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు. ప్రజల జీవితాలతో ఆటలాడుకునే వైసిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను టిడిపి నాయకులు కోరారు.

## పలువురు మంత్రులు, అధికారులను కలిసిన ఎమ్మెల్యే కోళ్ల

### ఎస్.కోట నియోజకవర్గం అభివృద్ధికి సహకారించాలని విజ్ఞప్తి





**లక్కవరపుకోట, జూన్ 24: మేజర్ న్యూస్:** సుపరిపాలనే తొలి అడుగు పేరుతో విజయవాడలో కూటమి ప్రభుత్వం మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని విజయవాడలో పలువురు రాష్ట్ర మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కింజరాపు అచ్చెం నాయుడు లను మర్యాదపూర్వకంగా కలిసి .ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి (స్త్రీ, శిశు మరియు గిరిజన శాఖ మంత్రి వర్యులు)కలిసి ఎస్.కోట నియోజకవర్గంలో గిరిజన గ్రామాలకు రోడ్లు మరియు గిరిజనులకు మెరుగైన తాగు నీటి సదుపాయం అందించాలని కోరానని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి (రవాణా,యువజన, క్రీడల శాఖ మంత్రివర్యులను కలిసి జిల్లా, నియోజకవర్గ పరిధిలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించడం కోసం కొత్త బస్సులు కేటాయించాలని కోరడమైనదిని అలాగే ప్రజా ప్రయోజన అంశాలపై చర్చించిన్నట్లు తెలిపారు అలాగే. కింజరపు అచ్చెం నాయుడు (వ్యవసాయ,సహకార,మార్కెటింగ్, మత్స్యకార శాఖ మంత్రివర్యులు)కలిసి కొత్తవలస పట్టణ కేంద్రంలో నూతన రైతు బజార్ ఏర్పాటు చేయవలసిందిగా వారికి విజ్ఞప్తి చేయడము జరిగింది అని నియోజకవర్గం లో జలజీవన్మిషన్ లో భాగంగా ఇంటింటికి కొళాయిల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఆర్ డబ్ల్యూ ఏస్ ఇంజినీర్ ఇన్ చీఫ్.టి గాయిత్రి దేవి ని కలిసి వినతి పత్రం అందజేసి నట్లుఎమ్మెల్యే తెలిపారు నియోజకవర్గం అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి,గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ, చింతలపాలెం సర్పంచ్ మాకిన నవీన్ పాత్రుడు, సాగర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన




**మెలియాపుట్టి, జూన్ 24, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మెలియాపుట్టి ఎస్సై. రమేష్ బాబు అన్నారు. మంగళవారం మెలియాపుట్టి, మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో , సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై గ్రామములో అవగాహన కల్పించారు. అతివేగం, త్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా, వాహనపత్రాలు లేకుండా, మధ్యంసేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రతీఒక్కరూ శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్రవాహనం నడపరాదని తెలిపారు. వాహన ప్రమాదాలు అధికసంఖ్యలో జరగడానికి ఒకకారణం.. వాహనాలు నడుపుతూ సెల్ఫోన్లో మాట్లాడటమేనని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపట్ల అవగాహన అవసరమని కొన్ని ఫేక్ ఫోన్ కాల్స్ మాట్లాడుతూ వారు అడిగిన సమాచారం అందించి ఖాతాలలో ఉన్న నగదు నష్టపోతామని, అటువంటివాటిపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి సంస్థ లోగోని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూన్ 24: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణ అభివృద్ధి సంస్థ వారి లోగో ని మంగళవారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కి నిధులు మంజూరు కు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**బొబ్బిలి, జూన్ 24: మేజర్ న్యూస్:** పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బొబ్బిలి మున్సిపల్ ఆఫీసు వద్ద మంగళవారం సిఐటియ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు మాట్లాడుతూ పట్టణం బాగా విస్తరించింది. పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచకపోవడం వలన పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. చనిపోయిన, రిటైర్ అయిన వాళ్ళ కుటుంబం రోడ్డును పడకుండా వాళ్ల పిల్లలకు ఉపాధిని కల్పించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ సెటిల్మెంట్లను సంబంధిత డిపార్ట్మెంట్ లకు ప్రాసెస్ చేసే సకాలంలో అందేటట్లు చేయాలని కోరారు. తల్లికి వందనం పారిశుధ్య కార్మికులకు వర్తింప చేస్తామని జీఓ ఇచ్చినప్పటికీ ఆన్లైన్లో జరగడం లేదు. తక్షణమే పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం ఇవ్వాలని కోరారు. పాకి వీధి వెనుక మున్సిపాలిటీ స్థలం రహదారిని ఆక్రమించుకున్న వ్యక్తుల పైన కేసులు పెట్టి కట్టిన గోడను పడ గొట్టాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో పరిష్కారం చేయకపోతే సమ్మె చేస్తామని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు జి. గౌరీ యుగంధర్, సాంబ జి. శంకర్రావు వెంకటి కార్మికులు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్ నాగార్జునకు తోటి చైర్మన్‌లు అభినందనలు



**చీపురుపల్లి జూన్ 24 మేజర్ న్యూస్:** విజయవాడలో మంగళ వారం జరిగిన ఆప్కాబ్ సమా వేశంలో విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జునకు సహచర చైర్మన్‌ల నుంచి అభినం దనలు లభించాయి. ఈ సందర్భంగా చిన్న వయస్సులోనే కీలక బాధ్యతలు చేపట్టారని ఈ సందర్భంగా నాగార్జునను పలువురు ప్రశంసించారు. ఈ సమావేశంలో ఆప్కాబ్ చైర్మన్, 13 జిల్లాలకు చెందిన డీసీసీబీ చైర్మన్లు పాల్గొన్నారు. సమావేశంలో రైతుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించినట్టు నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు కుమారుడు భరత్, కృష్ణా జిల్లా డీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం కోడలు హవిషా, విజయనగరం డీసీసీబీ చైర్మన్ నాగార్జున విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో బీటెక్ కలిసి చదువుకున్నారని గుర్తు చేశారు. అప్పట్లో తమ పిల్లలతో కలిసి నాగార్జున ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ప్రస్తుతం తమతో కలిసి చైర్మన్ గా, సహచరునిగా పనిచేయడం ఆనందంగా ఉందని వారంతా తనను ప్రశంసించడం అభినందనీయమని ఆయన అన్నారు.

## జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణిగా కమలకుమారి





(ఇమ్యూనైజేషన్ అధికారిణిగా నియమితులైన కమలకుమారి)

**అరకులోయ, జూన్ 24, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా పనిచేసిన చట్టు.కమల కుమారి అల్లూరి సీతారామరాజు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణిగా నియమితులయ్యారు.గత కొన్నేళ్లుగా గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గిరిజనులకు వైద్య సేవలు అందజేసిన ఆమెను ఏ ఎస్ ఆర్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణిగా నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులను ఆమెకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. జమాల్ బాషా అందజేశారు. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి. విశ్వేశ్వర నాయుడు సమక్షంలో డాక్టర్ చట్టు.కమల కుమారి ఇమ్యూనైజేషన్ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి చట్టు.కమల కుమారి మాట్లాడుతూ జిల్లాలో తమశాఖ సిబ్బంది సహాయ సహకారాలతో టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. అంతకుముందు వైద్య ఆరోగ్యశాఖకు చెందిన పలువురు ఉద్యోగులు ఇమ్యూనైజేషన్ అధికారాణికి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## రేపు ఎస్బిఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**అరకులోయ, జూన్ 24, మేజర్‌న్యూస్:** అరకులోయలో ఈనెల 26వ తేదీ గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బిఐ)అరకులోయ బ్రాంచి యూనియన్ ప్రధాన కార్యదర్శి వంతల.అరుణ్ కుమార్ తెలిపారు.స్థానిక భారతీయ స్టేట్ బ్యాంక్ ఆవరణలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంక్ 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను నిర్వహిస్తున్నామన్నారు.తమ బ్యాంకు మేనేజర్ సలహాలు, సూచనల మేరకు స్థానిక వైద్య విధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం,భారతీయ స్టేట్ బ్యాంకు ఉన్నతాధికారులు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.ఈ మేరకు యువతీ, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని వంతల.అరుణ్ కుమార్ కోరారు.భారతీయ స్టేట్ బ్యాంక్ అరకులోయ బ్రాంచి ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.




(విలేకరులతో మాట్లాడుతున్న అరుణ్ కుమార్)

# గ్రామ సభలను

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### పలు గ్రామాలలో గ్రామసభల ఏర్పాటు

### : ఎంపీడీవో శ్రీనివాసరావు



**చింతపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించబడుచున్న ధాత్రి ఆబా జన, జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్, పీ ఎం జన్ధన్ గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఈ నెల 15 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిం చనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళ వారం మండలంలోని పలు పంచాయతీలలో ఈ గ్రామసభ లు నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ మేరకు పెద బరడ పంచాయతీ చింత లూరు, తమ్మెంగుల గ్రామా లలో గ్రామసభలు నిర్వ హించడం జరిగిందని అన్నారు .అలాగే ఆయా గ్రామాలలో ఐ. ఈ. సి., శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో ప్రతి గ్రామసభలోను ఆధార్, రేషన్, మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింద న్నారు. ఈ గ్రామ సభలలో కుల ధ్రువీకరణ పత్రాలు, జన్ దన్ బ్యాంక్ ఖాతాలు, పీఎం కిసాన్ వంటి వాటిపై కౌంటర్లు ఏర్పాటు చేసి ,లబ్ధిదారులకు ఆయా సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యం లో ప్రజలందరూ గ్రామసభలో నిర్వహించబడుతున్న శిబి రాలలో ఉన్న సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవలసినదిగా ఆయన కోరారు.ఈ కార్య క్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ,సిబ్బంది తోపాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,పంచాయితీ/సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధి మండలంలో

## ఎన్నికల పరిశీలకుడుగా టీ. సుబ్బారావు

**డుంబ్రిగుడ, జూన్ 24, మేజర్‌న్యూస్:** పాడేరు నియోజకవర్గం జీకే వీధి మండలంలో ఎన్నికల పరిశీలకుడుగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించిందని డుంబ్రిగుడ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు టి. సుబ్బారావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు జరిగే వరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా తనకే కొనసాగించాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం నిర్ణయించిందని ఆయన చెప్పారు. నా సేవలను గుర్తించిన అధిష్టానం మరల ఎన్నికలు అయ్యేవరకు అధ్యక్షునిగా కొనసాగించినందుకు అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## డిపోల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని వినతి



(మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న జిసిసి చైర్మన్)

**అరకులోయ, జూన్ 24, మేజర్‌న్యూస్:** శిధిలావస్థలో ఉన్న డి ఆర్ డిపోలను మరమ్మత్తులు చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణికు మాజీ మంత్రి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.అమరావతి సచివాలయం సెక్రటరీయట్ లో ఆయన మంత్రిని కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి,జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న జిసిసి డిఆర్ డిపోలు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.ఈ డిపోలు నేలమట్టం కాకముందే వాటికి మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావడం ఉత్తమమని భావించి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా కొన్ని ముఖ్య ప్రాంతాల్లో నూతనంగా నిత్యవసర వస్తువుల విక్రయశాలలను నిర్మించవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు.ఈ విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. శిధిలావస్థలో ఉన్న డిపోల్లో నిత్యవసర సరుకులు నిల్వలు ఉంచేందుకు,ఆ డిపోల వద్ద సరుకులు విక్రయించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గిరిజన సహకార సంస్థ ఉద్యోగులు చెబుతున్నారని ఆయన తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నష్టాల ఊబిలోకి కూరుకుపోయిన గిరిజన సహకార సంస్థను గాడిలోకి పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు కిడారి.శ్రావణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్లు రవికుమార్,జీవుల నాయక్,సేవ్య నాయక్, అరుణకుమారి,చెవుల అంజయ్య, పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద కేంద్రాన్ని

## సక్రమంగా నిర్వహించాలి

### డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్




**చింతపల్లి, జూన్ 24, మేజర్‌న్యూస్:** చెత్త నుండి సంపద కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని డివిజనల్ పంచాయతీ అధికారి, జిల్లా నోడల్ అధికారి పి ఎస్ కుమార్ అన్నారు. మంగళ వారం చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక ఎంపీడీవో తో కలసి మండలంలోని కొత్తపాలెం గ్రామ పంచాయతీ ని, చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెత్త నుండి సంపద గ్రామ పంచా యతీకి గుర్తింపు అన్నారు. గ్రామపంచాయతీలో డోర్ టు డోర్ కలెక్షన్ మరియు షెడ్డు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. గ్రామంలో ఐవిఆర్ఎస్ సర్వే జరుగు తున్న%శీ%దున, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.